Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

జగన్నాధరావు, దేవరకొండ

సుభద్రావిజయముపై విమర్శనము

కాకినాడ, 1921

Record no. 720

Jagannādharāvu, Dēvarakoṃḍa

Subhadrāvijayamupai vimarśanamu

Kākināḍa, 1921

Record no. 720

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

జగన్నాధరావు, దేవరకొండ.

సుభద్రావిజయముపై విమర్శనము / ఇది దేవరకొండ జగన్నాధరావు గారిచే రచింపఁబడినది.- 1. కూర్పు.- కాకినాడ : కమలాముద్రాక్షరశాల, 1921.

2, 72 p. ;16 cm.

Record no. 720

Jagannādharāvu, Dēvarakoṃḍa.

Subhadrāvijayamupai vimarśanamu / idi Dēvarakoṃḍa Jagannādharāvu gāricē racimpam̐baḍinadi.- 1. kūrpu.- Kākināḍa : Kamalāmudrākṣaraśāla, 1921.

2, 72 p. ;16 cm.

Record no. 720

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

[illegible]

[illegible]

సుభద్రా విజయ

విమర్శనము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1921

Copyright Reserved

శ్రీరస్తు

వావిలకొలను సుబ్బరాయకృత

సుభద్రావిజయముపై విమర్శనము

ఇది

దేవరకొండ జగన్నాథరావు ఎం. ఏ.

గారిచే రచింపఁబడి

కాకినాడ, కమలాముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

మొదటి కూర్పు.

1921

[*Copyright Reserved.*]

Price 0-8-0 వెల 0—8—0

పీఠిక

ఈవిమర్శనము మొట్టమొదట 1914 సం॥రమున నేను విశాఖపట్టణములో మిస్సస్. ఎ. వి. యన్. కాలేజీలోఁ దెనుఁగు లెక్చరరుగా నున్నప్పుడు నాయొద్దఁ జదివిన ఇంటరుమీడియేటు సీనియరు విద్యార్థులకొఱకై వ్రాయఁబడినది. ఇదియాసంవత్సరమే నవంబరునెల తే14 దిని ముగింపఁబడి యానెల తే 24 దిని మదరాసులో ప్రెసిడెన్సి కాలేజీలోనున్న నాంధ్రభాషాభివర్ధనీ సమాజముతరపున జరపఁబడిన యొక బహిరంగ సభలోఁ జదువఁబడినది. అప్పుడు బ్రహ్మశ్రీ వావిలకొలను సుబ్బారావుగారుకూడ సభకరుదెంచి యీవిమర్శనమంతయువినిరి. తరువాత నేటివరకది యొక మూలనుంపఁబడి ప్రస్తుతము ట్రెయినింగు విద్యార్థులకు సుభద్రావిజయనాటకము పఠనీయగ్రంథముగా నియమింపఁబడినందున వారల యుపయోగార్థమై

యిప్పుడచ్చొత్తింపఁబడి ప్రకటింపబడినది. ఇందలి విమర్శనవిధాన మాంగ్ల మహాకవీశ్వరుండగు షేక్స్పియరుయొక్క నాటకములపై నాంగ్ల పండితులొనరించిన విమర్శనపద్ధతినిఁ బోలియున్నది. ఇవ్విధానము తెనుఁగు భాషయందుఁ గ్రొత్తదియగుట నాంగ్లభాష రాని పండితులకొక మార్గదర్శకమగునని యెంచి వ్రాయఁగడంగితి. బుధవరులెల్ల దీనిఁజదివి యానందింతురుగాక.

కాకినాడ, 15-3-1921 } దేవరకొండ జగన్నాథరావు, ఎం. ఏ.

శ్రీరామాయనమః.

సుభద్రావిజయము పైవిమర్శనము

ఒక గ్రంథముల పైన విమర్శనమనఁగా నందలిదోషములను బ్రకటించుటయే యని యనేకులభిప్రాయము. పాశ్చాత్యగ్రంథ విమర్శనము కేవలమట్టిది కాదు. అది (1) అనుకూలవిమర్శనము (Sympathetic criticism) (2) ప్రతికూలవిమర్శనము (Adverse Criticism) అని రెండువిధములు. అనుకూల విమర్శన మనఁగా గ్రంథమునందలి గుణములను బ్రకటించి, గ్రంథకర్తహృదయమును వెలువఱచుట. ప్రతికూలవిమర్శన మనఁ గేవలము గ్రంథమునందు రంధ్రాన్వేషణము కర్తవ్యముగా నెంచక, యందలి న్యాయ్యమైన దోషములతో [illegible] యుక్తిదోషములు లేకుండునట్లు గ్రంథ[illegible]స్త్యము [illegible] [illegible] ద్వివిధమగు [illegible] [illegible] [illegible] [illegible] నా

షుఁ జూచినరీతిని విమర్శింపఁగడంగితి.

నాటకమునందు ముఖ్యముగానుండవలసినయంశములు మూఁడు. మొదటిది వస్తువు (Plot); రెండవది గుణా గుణ ప్రదర్శనము (Characterisation); మూఁడవది శైలి (Style). ఈమూఁటిని బ్రత్యేకముగా నొకటొకటిఁ బరిశీలించి యే యెంతవరకు సరిగానుంచఁబడినదో వివరించుటయే ప్రస్తుతవుఁబని; కానియంతకు ముందు పాశ్చాత్యపద్ధతి ననుసరించి యించుక నాటకతిథినిఁ గూర్చియు నాటకోత్పత్తినిఁ గూర్చియు ముచ్చటించివిమ్మట మీఁదనుడివిన విషయములుచర్చింతును.

నాటకతిథి (Date of the play)

సుభద్రావిజయనాటకము శ్రీమచ్చెన్నపురీ రాజకీయసర్వకళాశాలయందుఁ బట్టపరీక్షకై విద్యనభ్యసించుచుండిన కో॥ లక్ష్మీనరసింహము, గు. వాసుదేవుఁడు గార్లనిమిత్తముగా క్రీ. శ. 1906 వ సంవత్సరమున రచింపఁబడి, 1911 వ సంవత్సరము ఫిబ్రవరినెల తే 21 దిని ముద్రింపఁబడి ప్రకటింపఁబడెనని,

యీనాటకపుస్తకముయొక్క పీఠికలోఁ దెలుపఁబడియున్నది.

నాటకోత్పత్తిస్థానము (Source of the play)

సుభద్రావిజయనాటకము నందలి కథ చేమకూర వేంకటకవిప్రణీతమైన విజయవిలాసమను బ్రబంధమునుండి తీయఁబడినది. ఆప్రబంధము నందు కవి యర్జునునిఁ గథానాయకునిఁగా నేర్పఱచి పురుషుని స్త్రీవలచుటయు, స్త్రీని బురుషుఁడువలచుటయు, స్త్రీపురుషులొండొరులను వలచుటయు ననుమూఁడు విధములైన వలపులను విపులముగావర్ణించెను. అందలికథనుదీసి మూఁడువలపులలో రెంటినే గ్రహించినాటకమునకుందగినట్లు కథ నచ్చటచ్చట మార్చియుతిరమ్యముగా సుభద్రావిజయమను పేరనీనాటకరాజమును సుబ్బారాయ కవిగారు రచించిరి.

విజయవిలాసమునందలికథ:

అర్జునుఁడింద్రప్రస్థమున సకలసౌఖ్యములతోఁ దులదూఁగుచుండ నాతనికడకు శ్రీకృష్ణుని పనుపునగదుఁడేఁగుదెంచి యిష్టాగోష్ఠిసలుపు

చు సుభద్రసౌందర్యమును మిక్కిలి వర్ణించెను. ఆవర్ణనమువిని యర్జునుఁడు హృదయమునందు సుభద్రపైఁ బట్టఁజాలని యనురాగము నొంది, యామెనెన్నఁడు స్వాధీనఁగలుగుదునో యని యువ్విళ్లూరుచుండెను. అట్టిసమయమున నచ్చటికి దైవికముగా నొకబ్రాహ్మణుఁడు తన గోవులు చోరాపహృతములయినవని వాపోవుచునర్జును నిరక్షింపుమని వేడనరుదెంచెను. అప్పుడు బ్రాహ్మణరక్షణార్థ మాపార్థుఁడు ధర్మజుని కేళిమందిరసన్నిధానమునకుఁబోయి, తనధనుర్బాణములను దెచ్చికొనుటలో నేకాంతముననున్న ద్రౌపదీయుధిష్ఠిరులం గాంచెను. అట్లుగాంచుట తమ పూర్వసమయమునకు భంగము గలిగించినందునఁదదనుసరణముగా నొకయేఁడుతీర్థయాత్రనలుపుటకై యర్జునుఁడు బయలువెడలెను. ఇట్లుపయనించి యొకసమయమున గంగానదియొద్దనర్జునుండు విడిసియుండ, నచ్చటికిఁ దఱుచుగా వచ్చుచుండిన 'యులూచి,' యనునాగకన్యక యాతని రూపరేఖావిలాసములకుం జొక్కి, తనమాయాబలంబున సవ్యసాచిం గొనిపోయి, పాతాళలోకముననున్న తనయింటిపురమునందాత

ని నిలిపెను. పిమ్మట యులూచి తనయంతరంగము నెఱయ నర్జునుని ప్రేమించదసి, యాతనితో సుఖభోగంబులనుభవించి తిరుగనాతని గంగాతీరంబునఁ దిగబెట్టెను. అనంతరమర్జునుఁడు గ్రమక్రమంబునఁ దీర్థములెల్ల నాడి పాండ్యదేశము నేలుమలయధ్వజుని పట్టణముఁ జేరెను. అచ్చట మలయధ్వజుని యనుంగుపట్టియగు చిత్రాంగదనుఁగని మోహించి యామెను వివాహమాడి యచ్చటఁ గొంతకాలముండి తరువాత సౌభద్రతీర్థమునకేగెను. ఆతీర్థమునందు స్నానమాడుచుండఁ దన్నుం బట్టవచ్చిన మకరాకారములనున్న యప్సరలను శాపవిముక్తలుగాఁ జేసి యనంతరము పశ్చిమతీర్థమునం బ్రభాసతీర్థంబునకేతెగెను. అప్పటునను ద్వారకాపురముచేరువ యనివిని యాదవులు యతులకు విధేయులనియెంచి యితరులు తన్నుఁ గుంగనట్లొకత్రిదండి వేషముఁబూని శ్రీకృష్ణునిఁ దలఁచ నాతఁడరుదెంచి యర్జునుని రైవతాద్రికిం దోడ్కొనిపోయెను. కతిపయదినంబులపిదప రైవతకోత్సవము సలుప యాదవులందఱచ్చటికిఁజనుదేర నందు శ్రీకృష్ణ బలరాములు యతీశ్వరుఁడైన విజయునిఁ

బూజించి. తపోవనంబున నిలిపి యాతనికి సేవ
కురాలుగా సుభద్రను నియమించిరి. ఇట్లాంటి
పాటున సుభద్రార్జునులుండ నానాటికిఁ దమక
మగ్గలమై యొకనాడర్జునుఁడు సుభద్రకుఁ దన్ను
ఎఱింగించి నిర్బంధించిన నంతటనుండియు నామె
యతనిసేవకు రాకమానెను. అయ్యెడ రుక్మిణీ
సత్యభామలు గని సుభద్రార్జునుల కొండొరుల
పైఁగల మోహమ్మును దేవకీవసుదేవులకుఁ దె
లుప వారలు కృష్ణునివనుపున సుముహూర్తము
నిశ్చయించి తనశిష్యుఁడని దుర్యోధనునకు సు
భద్రనీయఁదలఁచిన హలాయుధుఁ డెఱుంగకుం
డ సుభద్రార్జునులకు వివాహము నలిపివారిరు
వురను రహస్యముగా నింద్రప్రస్థమునకుం బం
పిరి. ఇదియే విజయ విలాసము నందలికథ.

కవిగారి మార్పు.

ఈకథాంశమును సుబ్బారాయకవిగారు
నాటకముగా నెట్లుమార్చిరో పరిశీలింతము. విజ
యవిలాసమునందు దుర్యోధనుఁడు కథాభాగ
మునందు లేనే లేఁడు. అర్జునుని తీర్థయాత్రకు దు
ర్యోధనునకు సంబంధమే లేదు. అయినఁ గవిగా

రి సుభద్రావిజయమున నర్జునుని తీర్థయాత్రకు
దుర్యోధనుఁడే కారణమని నుడువఁబడెను. గో
వులను గోల్పోయిన బ్రాహ్మణుఁడు వాటినిమ
రల్చి రక్షింపమని యర్జునునివేడుటకు దైవికము
గా వచ్చిన విషయము నాటకమునందు పాండ
వులనుండి యర్జునుని వేఱుపఱుప దుర్యోధనుఁ
డొనర్చిన ప్రయత్నముగా నెంచఁబడె, యర్జు
నుని తీర్థయాత్రయం దొకముచ్చటగా నెన్నఁద
గిన యులూపిచారిత్రము నాటకమున ముఖ్యక
థాభాగముగా గ్రహింపఁబడి, యర్జునుని సంహ
రించుటకై దుర్యోధనుఁ డొనర్చుప్రయత్నము
లన్నింటిని విఫలములు చేయుచు నులూపియ
ర్జునునకుఁ బ్రాణదాత్రిగా నొనర్పఁబడెను. ఈనాట
కమున నులూపిచారిత్రము లేకున్నఁ గథానాయ
కుఁడైన విజయుఁడు మొట్టమొదటనే చచ్చునం
తటి యావశ్యకత తటస్థించును. ఇఁక చిత్రాంగదక
థను గవిగారు నాటకమునం దొకఁ బేరైన నేత్రిక
పాత్రిగా విడిచిపెట్టిరి. సౌభద్రతీర్థంబున నర్జు
నుఁడు స్నానమాడ నందలిమకరంబులను శాప
విముక్తులఁ జేసిన యంశమా పాత్రిని జంపుటకై
యానిమకరంబుల బ్రేరేఁపియున్నట్లు దుర్యో

ఘటోత్కచుఁడొనరించిన ప్రయత్నముగాను, యాదవు
లు యతివిధేయులని యెంచి తన్నాతరులగు రాత్రిం
బరానట్లున్నుఁడు తనంతట తాను . గటుడాతి
వేషముబూనిన సంగతి యాతని సుభద్రావివా
హమునకొనుటకై విశారదస్వరూపునిగాఁజేయు దు
ర్యోధనుఁడు శపింపఁజేసెననియుఁ, వారి వాలనా
విశారదస్వరూపత నైచ్ఛికముగు పట్టిచ్చరాఁగనలా
తనికి పరమైనఁగి యాతమానము సన్యాసి వేషు
మున సుంత నియమించెననియు సిట్లుమార్చంబ
డెను. మఱియుసుభద్ర తనయొన్నయగు బలరా
ముఁడు తన్ను దుర్యోధనున కీయనున్నాఁడు నివివి
చింపించుటయు, నామెయజ్ఞుని రక్షించుటకై
పత్రికున్నిండి లేఖవ్రాయుటయు ననునివి యనుము
లు ప్రబంధమున లేవు. నాటకమునందు కవిగా
రు క్రొత్తగా వీటినిఁ గల్పించినారు. ఇంకను సా
త్రము దుర్యోధనునకిచ్చి వివాహ మొనర్పుటకై
మువార్తము విశ్వయించి దుర్యోధనుని
రప్పించుటయు, సుభద్రాస్వయాల గలిసి యుండు
పత్రముగ కేగుమండ వారలనుదాయిలో దుర్యో
ధనాదులక్ష్మి వారలసేవోడింపబడి, యుద్ధము
టుబవేఁగట్టఁబడుటయు, ముగిసెను నాటకము

దిరమున శ్రీకృష్ణబలరామాదులు సుభద్రావివా
హమునుగూర్చి చర్చించుటయు మొదలుగాఁగల
విషయము లన్నియు కవిగారి స్వకపోలకల్పితము
లే. ఇన్ని క్రొత్త సంగతులను గల్పించి సర్వజ
నాదరణీయముగ నీపురాణకథను నాటకముగా
రచింపఁగలిగిన సుబ్బారాయఁడుగారి బుద్ధిచా
తుర్యము మిక్కిలి కొనియాడఁదగినది.

నాటకమునందలి వస్తువు (Plot of the Play)

విజయవిలాసమునందలి కథను పైనఁజె
ప్పినవిధమున మార్చి నాటకముయొక్క వస్తుని
ర్మాణము చేయుటలో నీకవిగారి బుద్ధికుశలతకు
మేర లేకయున్నది. వీరి నాటకమును శిల్పనైపు
ణ్యములలో నొకటిగా నెన్నవచ్చునని నాయభి
ప్రాయము. ఒకశిల్పకారుఁడు గృహమొకటి ని
ర్మింపవలెనన్న మొట్టమొదట నాగృహమునకుం
బునాదులు వేయును. తరువాత నాపునాదులపై
న దృఢముగా నిలుచునట్లుగోడలుకట్టును. రెండు
గోడలును సమముగా దీసికొనివచ్చి యువికొంత
వఱకు పైకిసాగినపిదప నారెండింటిని నేకముగాఁ
గూర్చుటకై పైకప్పునువేసి యొకచక్కని గృ
హముగా నిర్మించును. పైనఁజెప్పినవాటిలో
నేదిలోపించినను గృహము పూర్ణముగానుండ

ము. అట్లసంపూర్ణగృహమైనచో సయ్యాది శిల్ప
నైపుణ్యమునందలి కొఱంతను తెలుపఁబడును.
ఇట్టికొఱంత రవంతయుఁ బాటిల్లకుండునట్లు
సుబ్బారావుగారు సుభద్రావిజయమను భవన
రాజంబును నిర్మించినారు. వీటిదియెట్లుఘటించి
తో మొదటసంక్షేపముగానుడివి పిమ్మట నాటక
మునందలి ప్రతియంకమును రంగమును బరిశీ
లించి విపులముగా వివరించెదను. ఈక్రిందిపట
మునుజూచిన వీరినిర్మాణముబోధపడును.



ఈనాటకమునందుఁ గథానాయకుఁడర్జు
నుఁడు. నాయికసుభద్ర. వీరిరువురొకరినొకరు
గాఢముగావలచిరి. సుభద్రనువిజయుని సేకము
గాఁ గూర్చుటయే సుభద్రావిజయనాటకము
యొక్క ముఖ్యోద్దేశము. ఇందుమొట్టమొదట
గదుఁడు విజయుని హృదయసీమను సుభద్రపై
ననురాగబీజమునునాటెను. ఇదియేవిజయుఁడను
గోడకుఁబునాది. తరువాత సత్యభామ సుభద్ర
హృదయమునందు విజయునిపైఁ బ్రేమబీజము
నునాటెను. ఇదిసుభద్రయను రెండవగోడకుఁ
బునాది. ఈరెండుగోడలు లేవకుండఁబడద్రో
యుటకు దుర్యోధనుఁడును బలరాముఁడును బ్ర
యత్నించిరి. దుర్యోధనుఁడు బుద్ధిపూర్వకముగా
నర్జునుఁడు సుభద్రను బడయకుండునట్లాతనిసర్వ
విధములఁ జంపనుద్యోగించెను. బలరాముఁడు
గూడ బుద్ధిపూర్వకముగా సుభద్రయర్జునునిఁ
బడయకుండునట్లుసర్వవిధములప్రయత్నించెను.
వీరిరువురియుద్యమములలో నొకభేదమాత్ర
ముగలదు. బలరాముఁడు సుభద్రనర్జునకీయకుండు
టలో నామెమేలుగోరిప్రవర్తించెను. దుర్యో
ధనుఁడర్జునుని సుభద్రను బొందకుండఁ[illegible]

చాటలోఁ గేవలమాతనికీడు నేకోరి చిట్టచివరవరకతిదుష్టుఁడై సంచరించెను. బలరాముఁడు సుభద్రయొక్క మేలు నేకోరియున్నను నామెకుఁదాను జేయఁబూనిన మేలంతయుఁ గీడయి ప్రాణసంకటముగాపించి తుదకామెను మరణావస్థకుఁదీసికొనివచ్చెను. కావున వీరిరువురిప్రయత్నములు భిన్నాభిప్రాయములతో జరుపఁబడియున్నను సుభద్రార్జునులను మాత్రమవి సమానముగా ప్రాణాపాయస్థితికిఁ దీసికొనివచ్చినవి.

ఈ గురుశిష్యుల బారినుండి సుభద్రార్జునుల రక్షించుటకై మఱియిరువురు పాటుపడుచుండిరి. ఉలూపియను నాగకన్యక తన భటుని పంపి వానిని మాయవేషముతో నిరంతరమర్జునుఁ గాపాడ నియమించి దుర్యోధనుని దుష్టోపాయములెల్ల నష్టఫలదంబులుగాపించెను. శారదయను సుభద్రచెలికత్తె యామె ననవరతముఁ గాచికొని యామెకు నర్జునునిపైఁగల వలపుటూట దుర్యోధన వార్తానలంబున నిగిరి యింకకుండ విజయపునరాగమనంబుఁ దెల్పుచుఁ బోషింపుచుండెను.

ఇట్లువిజయుఁడను గోడను బడఁద్రోయుటకు దుర్యోధనుఁడును, నిలువుటకునులూపియు నముకట్టి దుర్యోధనుని ప్రయత్నంబులెల్లనులూపి విఫలంబులుగావించుచుండఁ, దుష్టుఁడగు సుకేతుని వేషమున దుర్యోధనునిభటుఁడువచ్చి యర్జునుని రథముపై నెక్కించి తీసికొనిపోవునప్పుడర్జునునకత్యంత ప్రాణాపాయము వాటిల్లెను. ఈసమయమున దైవమును నమ్మక కేవలము పురుషప్రయత్నమునే నమ్మి పనిచేయుచున్న దుర్యోధనుని కృత్యము సఫలంబగుటకు సిద్ధముగానుండెను. అర్జునుఁడు తనతల్లి మృతినొందెనని తలఁచుచు రథముమీఁద విచారగ్రస్తుఁడైయుండెను. రథము విజయునిఁ జంపుటకుఁగా నేర్పరుపఁబడిన కీలురథము. సారథియర్జునుని జంపఁ బనిచిన మాయాభటుఁడు. అర్జునునిసహాయ్యముగోరి రథముపై నెక్కిన బ్రాహ్మణులుగూడ మాయవేషములతో నాతనివధించుటకే యేతెంచియుండిరి. ఇన్ని దురవస్థలర్జునున కొక్కమారుగ తటస్థించియాతనిఁ గేవలమసహాయ్యునిఁ జేసి యాతనిప్రాణములు దీయుటకు సిద్ధముగానుండెను. అర్జునునకిప్పుడుతటస్థించిన యవస్థనాంగ్లేయు

భాషలో Complication (కాంప్లికేషను) అందురు.

ఇటువంటి యవస్థతో సుభద్రకుఁ గూడ సంభవిల్లెను. బలరాముఁడు మొదటనుండియు సుభద్ర నర్జునునకుఁగాక దుర్యోధనునకిచ్చుటకే ప్రయత్నములు సేయుచుండెను దుర్యోధనుని వివాహమాడుట సుభద్రకుఁ బ్రాణపోకడయే. దుర్యోధనుఁడు తన్ను వివాహమాడ నున్నాఁడని విన్నదండియు సుభద్ర సంతోషమును విడిచి చింతలో మునిఁగెను. శారదమూర్తియు సుభద్ర నర్జునుఁడే వివాహమాడునని హెచ్చరించుచు సుభద్రకొలుచుచున్న యతీశ్వరునియందర్జును లక్షణంబులు పలకించి, తుదకాతఁడర్జునుఁడేయని నిర్ధారణఁజేసి సుభద్రకర్జునుపైఁ గల మోహపాశము తెగకుండఁ గట్టిపఱచుచుండెను. ఇట్లుండఁ జివరకు దుర్యోధనుఁడు తన్ను వివాహమాడ రేపటియుదయమున వచ్చుననియుఁ, దన్ను శ్రీకృష్ణభవనంబునకుం దోడ్కొని పోవుదురనియు విని యరగడియలో సాయుధపరికరంబగు రథమాయత్తమొనర్చికొని సుభద్రయర్జునుఁడోడ్కొని పలాయనమగుటకు సమకట్టెను. కాని యట్లు రథమాయత్తము గాకముందే సు

భద్రను స్వాములవారియొద్ద నిలవిప్పించుటకుఁ దోడ్కొనిపోవ బలరాముఁడు వచ్చినసంగతివిని 'హా! చచ్చితి' నని సుభద్ర కలఁగూలెను. ఇప్పుడు సుభద్రస్థితి యెట్లున్నదో చూడుడు. దుర్యోధనుని బారినుండి తప్పించుకొనుటకామె చేసిన ప్రయత్నము విఫలమాయెను. అర్జునుని వివాహమాడుటయసంభవముగాఁదోచెను. బలరాముఁడు దగ్గరనుండి సుభద్రనుదీసికొనిపోయి దుర్యోధనునకిచ్చి వివాహమొనర్చును. అట్లైన సుభద్రతప్పక మరణించును. కావున బ్రస్తుత స్థితిననుసరించి సుభద్రకుమరణముతప్పదని నిర్ధారణచేయవచ్చును. కవిగారు నాయకానాయికల కట్టి ప్రాణాపాయకరస్థితులు ఘటిల్లఁజేసి నాటకమునందు కాంప్లికేషన్ను రంజిల్ల రచినారు. ఈ దారుణదురవస్థలనుండి నాయకానాయికల యురుప్రాణములు గాపాడి చివరకు వారిరువుర నేకముగాఁ గూర్చుటలోఁ గవిగారి చమత్కారము మిక్కిలి మెచ్చఁదగినది.

దుర్యోధనుని బలమధికముగానున్నందునఁ జెండ్లాడుటకు సిద్ధముగానున్న విజయునుద్యమము [illegible] భయంకరమైన కము

నాభుఁడు నారదవేషంబున రథముపై నేగుచున్న యర్జునునకెదురయి యాతనిఁ గాపాడెను. నారద రూపంబున నాతఁడర్జునునకప్పు డెదురుగానున్న నర్జునుండంతకుని పాలగుట కావంతయేనియు సందియము లేదు. నారదుఁడై వచ్చినందున నతనికి నమస్కరించుటకై తటాలున నర్జునుఁడు రథముదిగెను. రథముదిగుటలో నాతను దైవికముగా రథమర్మస్థానమందే కీలూడెను. అట్లు కీలూడుటవలన నారథమునందలి కీలువదలి రథముమీదనున్న తక్కినవారెల్లరందుఁ జిక్కుకొని యులూపి భటులచేఁ జిక్కి యామెయొక్క కారాగృహంబున నుంచబడిరి. ఇంతటితో యర్జునుని యాపదగడచి యాతని ప్రాణములు దక్కెను. పిమ్మట రూపుమారి యతిగానున్న విజయుని శ్రీకృష్ణుఁడు సుభద్రాంతఃపురోద్యానంబున విడియఁజేసి సురక్షితముగా నుంచెను.

ఇఁకను బలరాముని బలమధికమైనందునఁ గూలుటకు సిద్ధముగానున్న సుభద్రకుద్వాహమెట్లు నిలుపఁబడెనో విచారింతము. బలరాముఁడువచ్చి సుభద్రను యతీశ్వరునియొద్ద సెలవుపొందించి దోడ్కొనిపోవుటకు సిద్ధముగానుండెను. సుభ

ద్రను దుర్యోధనునకిచ్చి వివాహముసల్పుటకై సర్వప్రయత్నములు సలుపఁబడెను. సుభద్రా [illegible] దుర్గముతోపక వెలవెలపోవుచుండెను. ప్రాణత్యాగమే మార్గమని నిశ్చయించుకొనియుండుటకు సందియము లేదు. ఇట్లుండ [illegible] సుగంధిని జిహ్వగులక రాయియగు నాగుటకలదు. నేనొక యుపాయముఁ జేసెదనని బలరాముఁడు సుభద్రను యతీశ్వరుని యొద్దకుఁ దీసికొని [illegible] కుండునట్లాతఁడు గదుసిప్పలోనున్న వాఁడని బాంకికాలయాపనము చేసెను. ఇట్లు జాగుచేయుటవలన, దుర్యోధనమహారాజుగారి వెలుపల విడిసియున్నారను వార్తను బలరాముఁడువిని సుభద్రనువిడిచి దుర్యోధను నెదుర్కొనఁబోయెను. పులినోరి కండవిడివచునట్లు బలరాముని బారినుండి తప్పి సుభద్ర వెలుపలఁబడెను. వెంటనే శ్రీకృష్ణుఁడు సుభద్రను విజయునికిచ్చి వారిరువురను రథముపై నెక్కించి పరిచారకుల యింద్రప్రస్థమేగుటకై పంపివేసెను. ఈరీతిని సుభద్రా విజయులకుద్యమములు సాత్యకాదులచే వేయఁబడిన పునాదులతోఁగూడి క్రమముగా బలరామదుర్యోధనుల [illegible] యులూపుల [illegible]

హీమువలన రక్షింపఁబడి తుదకు శ్రీకృష్ణ సహాయ్యమునుబూర్ణమైనపై కపృతోఁగూడి యొక్క దిట్టమైన సుభద్రావిజయభవనముగానేర్పడెను. ఇదియే సుభద్రావిజయనాటకముసందలి వస్తువు. నాటకమందలి ప్రతియంకమును, రంగమును నీభవననిర్మాణమున కత్యంతావశ్యకమైన పరికరములుగా నున్నవి కాని యనావశ్యకమై నిరర్థకమైన యంకముగాని రంగముగాని యొకటైనను గానరాదు.

వస్తువుయొక్క సూక్ష్మవిచారము.

(Detailed analysis of the Plot.)

—ప్రథమాంకము.—

ప్రథమరంగము—గదుఁడర్జునుని హృదయమున సుభద్రపై మోహమునునాటెను.

ద్వి--రం—సత్యభామ సుభద్ర హృదయమున నర్జునునిపై మోహమునునాటెను.

[ఇచట విజయుఁడు సుభద్రయును రెండుగోడలకుఁ బునాదులు వేయఁబడెను.]

తృ--రం—దుర్యోధనుఁడు తన మంత్రులతోఁ

నర్జునుని తనయన్నదమ్ములనుండి వేఱుపరచి చంపుటకాలోచించెను.

చ--రం—దుర్యోధనుని యాలోచన కార్యరూపమునఁ బరిణమించెను. దొంగలవలనం గోవులఁబోఁగొట్టుకొన్న బ్రాహ్మణుని రక్షించుటకై యర్జునుఁడాయుధశాల కరిగి యచ్చటనేకాంతముగానున్న ద్రౌపదీయుధిష్ఠిరులంగాంచి పూర్వసమయాను గుణముగాఁ బాండవులంబాసి భూప్రదక్షిణము చేయనమకట్టెను.

పం--రం—పాండవులనుండియర్జునుఁడు వేఱుపడకుండ కుంతీధర్మజులడ్డిరి. ఆయడ్డములు దాటి విజయుఁడు దుర్యోధనుని భటులై మాయవేషములుదాల్చి యర్జునుని చంపవచ్చిన లంబోధరసిద్ధాంతి జటాధరశాస్త్రితోను, ఉలూపిభటుఁడై యర్జునునిరక్షింపవచ్చిన కమలనాభాచార్యునితోను దీర్థయాత్రకై ప్రయాణమాయెను. కావున విజయుకుద్యమునకు దుర్యోధనునివలననాశనమును ఉలూపి వలన రక్షణయు నేకకాలమందే ప్రారంభమాయెను

— ద్వితీయాంకము. —

ప్ర--రం—అర్జునుఁడు నిద్రించుచుండ లంకో ధర, జటాధరులాతని గంగలోఁ ద్రోచిరి ఉలూపి, కమలనాభులు చావకుండ నర్జునుని రక్షించిరి. దుర్యోధనుని మొదటిప్రయత్నము విఫలమయ్యెను.

ద్వి--రం—అర్జునునిఁ జంపుటకుదుర్యోధనుఁడొనర్చిన రెండవప్రయత్నము. పంచతీర్థమున నర్జునుఁడు దుర్యోధనా భటులచే మకరంబులవాతఁ ద్రోయబడెను. ఉలూపియొజలచరంబులవలనను నర్జునునకు భయములేకుండ నిదివరకే వరమొసంగెను. అవ్వరప్రభావమున నర్జునుఁడు మకరంబుల వాతఁబడియుఁజావకుండెను. అప్పుడుదుర్యోధనుని భటుఁడు తీర్థవాసి యర్జునునకు శాపమొసంగెను. ఇచ్చటఁగూడ నర్జునుని యులూపియే దుర్యోధనుని కపటోపాయంబులందగిలి చావకుండఁ గాపాడెను. Here the constructive force of Ulupi is rather passive, but had its full effect in saving the life of Arjuna,

తృ--రం—సుభద్ర తన్ను బలరాముఁడు దుర్యోధనునకిచ్చి వివాహమొనర్పనెంచి యున్నవాఁడని విని చింతింప నారంభించెను. ఇచ్చట సుభద్రాకుద్యము లేకుండ నేలంగూలుటకై బలరాముఁడొనర్చిన నాశనకర ప్రయత్నము ప్రారంభమాయెను.

— తృతీయాంకము. —

ప్ర--రంగము--అర్జునుని ప్రాణాపాయకరదశ. దానినుండి యాతఁడు తొలగింపఁబడి రక్షింపఁబడుట. సుకేతుఁడు తెచ్చినరథములో నర్జునుఁడు చిక్కుకొనెను. అతనిఁజంపుటకు పలువురు వేచియుండిరి. నారదవేషమునఁ గమలనాభుఁడు వచ్చి యర్జునుని ప్రాణాపాయమునుండి తొలఁగించి కాపాడెను. The complication and its resolution are shown in this scene.

ద్వి--రం—అర్జునుడుమృతినొందెననువార్త విని దుర్యోధనుడు తనదుష్ప్రయత్నము చాలించెను. The destructive force of Duryodhana ceased.

తృ--రం—అర్జునుఁడు రైవతకాద్రికివచ్చెను. ఆనంగతివిని శ్రీకృష్ణుఁడు విజయునిఁ దోడి తెచ్చుటకుఁబోయెను. ఇచ్చట విజయుకుడ్యము సురక్షితమయి దానిమీఁదికప్పు ప్రారంభమాయెను. This scene places Arjuna under the protective influence of Srikristna.

చ- రం—బలరాముఁడు సుభద్రకు దుర్యోధనుని పటమొసఁగి యామె మనోవ్యథ హెచ్చించెను. The destructive force of Balarama on Subhadra is augmented

—చతుర్థాంకము.—

ప్ర--రం—శ్రీకృష్ణుఁడు విజయుని సుభద్రా మందిరోద్యానమున నతిభద్రముగా నిలిపెను. విజయుకుడ్యము పైనున్న కప్పింతటితో ముగిసెను. అర్జునుఁడేవిధమయిన కీడు నొందక యింతటితో సురక్షితముగానుండెను.

ద్వి--రం—సుభద్ర యతీశ్వరునివలన నర్జునుని వృత్తాంతమింతుక విని యూరటఁగాంచఁ జొచ్చెను. శారద సుభద్ర నూరడిల్లఁజేయు

టలోఁ దోడ్పడెను. There is a conflict between hope and fear in the mind of Subhadra.

తృ--రం—శారద యతీశ్వరుఁడే యర్జునుఁడని సుభద్రకుఁదెలిపి యామెమరణ ప్రయత్నమునాపెను. The constructive force of Sarada prevailed over the destructive force of Balarama.

చ--రం—The destructive force of Balarama is again felt seriously'

మాలతి సుభద్ర స్వాములవారి సేవకుఁబోఁ బనిలేదనియు నామెను శ్వేతభవనంబుననుండరనియుఁ జెప్పి సుభద్రను దిరుగ దుఃఖాబ్ధిలోముంచెను. తరువాత సుభద్ర కళ్యాంగనమిడి యలంకరించుటకై యామెను దోడ్కొనిపోయెను. ఇదియంతయు సుభద్రకుఁ బ్రాణసంకటమయ్యెను.

పం-రం-The constructive and destructive forces on Subhadra are felt alternately and there was a serious conflict

between them. The complication is reached and its resolution also began. రేవతి, సత్య, రుక్మిణులసంభాషణ వలన యతీశ్వరుఁడే యర్జునుఁడని సుభద్రకు నమ్మకము మఱింత దృఢపడెను. బలరాముని బారినుండి తప్పించుకొనుటకు సుభద్ర యత్నించెను. కాని స్వాములవారియొద్ద సుభద్రకు సెలవిప్పించి యామెను శ్వేతభవనంబునకుం దోడ్కొనిపోవుటకై బలరాముఁడు స్వయముగావచ్చి సుభద్రనయత్నము నాపి యామెను ప్రాణాపాయకరస్థితిలోనికిం దీసికొనివచ్చెను. అప్పుడు శారద సుభద్రను బలరాముఁడు స్వాములవారియొద్దకుఁ దీసికొనిపోవుండ జాలమొనర్చెను.

ష--ఠం—The Resolution is complete and Subhadra is placed in a very secure position. సేవకుఁడొకఁడు బలరామునకు దుర్యోధనుని యొద్దనుండివచ్చిన యుత్తరమొసఁగిబలరాముని సుభద్రనుండి తొలఁగించెను. వెంటనే శ్రీకృష్ణవనుదేవులు సుభద్రను యతివేషముననున్న యర్జు

నునకిచ్చి వారిరువురను రథముపై నెక్కించి పెరటిదారిని యింద్రప్రస్థమంపిరి. ఇచట సుభద్రయను గోడ బలరామునివలనం గూలఁద్రోయఁబడక శారదచేఁగాపాడఁబడి శ్రీకృష్ణవనుదేవులచేఁ బైకప్పువేయఁబడి విజయుకుడ్యముతోఁ జేర్పఁబడి సుభద్రావిజయభవనముగా నేర్పడెను.

ఈచతుర్థాంకమాఖరుతో సుభద్రావిజయనాటకము ముగిసెను. కాని నాటకమునందుఁ గొన్నియంశములు వెలువఱుపఁబడక రహస్యముగా నుంపబడినవి. వాటినెల్లఁ దెలుపుటకుఁగాఁ బంచమాంకమేర్పడినది.

—పంచమాంకము.—

విష్కంభము—ఇందు దుర్యోధన, దుశ్శాసన, కర్ణ, శకునులజూనుం బట్టఁబోవుటయు, వారిలోఁ గర్ణుఁడుతప్ప తక్కినమువ్వురు సుభద్రవలన బద్ధులై యాదవరాజుగారి యెద్దకుఁ దిరిగి పంపఁబడుటయుఁ దెలుపఁబడెను.

ప్ర--రం—యాదవరాజగు నుగ్రసేనునిసభామందిరము. దుర్యోధనుని మామగారయు

కులును, ఉలూపిరక్షణకార్యములును వెల్ల
డియై, సుభద్రనర్జునుఁడే పొందుటకుంగాఁ
దీర్మానింపఁబడి బలరాముఁడు తిరస్కరింపఁ
బడెను.

ద్వి-రం—ఇంద్రప్రస్థమునకు సుభద్రార్జును
లు వచ్చుట.

తృ-రం—సుభద్రార్జునుల వివాహము.

నాటకమందలి యేకత్వములు. (Dramatic Unities)

పాశ్చాత్యవిమర్శనపద్ధతిలో నాటకమునం
దు మూఁడేకత్వములుండవలెనని నుడువుదురు.
అయ్యవి (1) కాలైకత్వము (Unity of time)
(2) స్థలైకత్వము (Unity of Place) (3) కా
ర్యైకత్వము (Unity of Action) అని ముప్వి
ధంబు. కాని యీమూటిలోఁ గార్యైకత్వము
నియమముగా గమనించి తక్కిన రెంటిని పాశ్చా
త్యులుగూడ తిరస్కరించుచున్నారు. వారి
యాచారము నెఱిఁగియే కాఁబోలు సుబ్బరాయ
కవిగారుగూడఁ గార్యైకత్వము గమనించి తక్కి
న రెంటిని [illegible]గాఁ బాటింపరైరి.

కార్యైకత్వము. (Unity of Action)

పైని మనము చేసిన వస్తుశోధనమునందు
గార్యైకత్వముస్పష్టముగాఁ గానుపించుచున్నది.
ఇంద్రప్రస్థములోనున్న యర్జునునకును ద్వార
కయందున్న సుభద్రకును నొండొరులపైఁ బ్రే
మను నాటి వారిరువురను జివరకు నేకముగాఁ
గూర్చుటయే నాటకమందలి వస్తుతత్త్వము.
అట్లేకముగాఁ గూర్చుటకు ముందు నాయకానా
యికలకనేక కష్టంబులుగల్పించి వారికి ప్రా
పాయకరదశలు వాటిల్లఁజేసి తుదకాయపాయ
ములనుండి వారినుద్ధరించి యేకముగాఁ గూర్చు
టయే నాటకమునందుఁ జూపఁబడెను. ఈనాట
కమునన్న ప్రతియంకమును, రంగమును నా
యకానాయికలలో నెవరితోనో నిరంతరసంబం
ధముగలిగియేయున్నది. అట్టిసంబంధము లేనియొ
క చిన్నరంగమైనను నాటకమందెచ్చటను లేదు.
కార్యైకత్వమనఁగా నాటకమందలి ప్రధానకా
ర్యమగు సుభద్రా విజయ సంయోగమునకు
నప్రధానములైన యులూపి చారిత్రయు న[illegible]
[illegible]మాత్రము, దుర్యోధనుని చారిత్రయు
[illegible] [illegible] నేకోవిధముల [illegible]

ధించియేయుండి ప్రధానకార్యమును సాగించు
టకాని లేక ప్రధానకార్యమున కడ్డువచ్చుట
కాని యొనరించుచుండుట. ప్రధానకార్యమును
బోషింపని యప్రధాన కార్యములుగల నాటక
ముగార్యైకత్వము గలదికానేరదు. అట్టినాటక
మునురచించుకవియుత్తమకవి కానేరడు. సుభ
ద్రావిజయ నాటకమునందుఁ గార్యైకత్వము
పూర్ణముగా గమనింపఁబడియున్నది. [The relation of each secondary action to the main action in the drama is clearly shown in the plot analysis above.]

స్థలైకత్వము (Unity of Place)

స్థలైకత్వమనఁగానాటకమునందలి కథా
భాగమంతయు నొక్కస్థలమునందే జరిగినట్లు
చూపుట. ఇదిపూర్వులగు గ్రీకులలోను రోమ
నులలోను గట్టియాచారముగానుండెను. ఆంగ్ల
కవీశ్వరులిట్టి నియమమునంతగాఁ బాటింపలేదు.
ఆంగ్లమహాకవియగు షేక్స్పియరు స్థలైకత్వ
మును బొత్తిగా విడిచిపెట్టెను. బెన్ జాన్సనుకవి
మాత్రమది గ్రహించెను. ఈ నియమముల

నాటకములు సంస్కృతమునఁగూడ నాటకభేద
ములలోఁ జేర్పఁబడియున్నవి. అట్టినాటక
ములిప్పుడుగూడ వ్రాయవచ్చును. సుభద్రా
విజయముమాత్రమట్లు వ్రాయఁబడలేదు. ఇం
దలికథ మొదట యింద్రప్రస్థమునందును, తరు
వాత హస్తినాపురమున, పిమ్మట నాగలోకము
న, ననంతరము సౌభద్రతీర్థమున, ద్వారకయం
దట్లనేక స్థలములలో సంచరించినది. కాన నిం
దు స్థలైకత్వము చూపఁబడలేదు. ఇదియునొక
దోషములోనిదికాదు.

కాలైకత్వము. (Unity of Time.)

కాలైకత్వమనఁగా నాటకమందలి కథా
కార్యమెల్ల నొక్కనాటికి మించనిదై యుండవ
లెను. నాటకమంతయు నొక్కమారుగా నాలు
గైదుగంటలలో నొకరంగస్థలమునఁ బ్రదర్శిం
పవచ్చును గాని యానాటకకథకూడ యొక్క
నాటికి మించనిదై యుండునట్లొనర్చుట సామా
న్యముగాదు. అట్లొకనాటిని మించని నాయకచ
రిత్రగల దృశ్యకావ్యమంకమనఁబడును. సుభ
ద్రావిజయనాటకమునందుఁ గాలైకత్వముగమ

నింపఁబడలేదు. ఇందరికి భీమభాగవతకాలము పట్టెనో విచారింతము

ప్రి-ప్రి-రం- మున గరుడజనునిరాయ ద్దర్శనాటి వెన్నెలకేయి యుఱుదెంచి తెల్లవారువఱకాలసిలోనుండెను. కాన సీరంగమునకు రాత్రిపట్టెను. గరుడఁ యుదెంచిన మరుచటి దినమునసే ప్రి-ద్వి-రం- మునందు ధర్మరాజు పట్టాభిషేకము జరిగెను. ఇదియొక పగలంతయును బట్టెను. ప్రి-తృ-రంగమున ధర్మజుని పట్టాభిషేకముతోఁ కిందప్రస్థమువచ్చిన దుర్యోధనాదులు మఱల హాస్తినాపురమునకేగి యచ్చటఁ బాండవుల హింసింప నాలోచించిరి. వారట్లింద్రప్రస్థమునుండి హాస్తిపురమేగుటకుఁ గొంతకాలముపట్టును. వారియాలోచన దినార్థముపట్టునని కొందము. ప్రి-చ-రంగమున దుర్యోధనుఁడపాండవ మాయావులింద్రప్రస్థమున బ్రాహ్మణుని గోవులనపహరించిరి. వారు హాస్తిపురమునుండి యింద్రప్రస్థముఁ జేరుటకైన కాలముగాక గోవులనపహరించినది యొక రాత్రి. అనఁతరువాత జే ప్రి-పం-రంగమున నర్జునుఁడు ధర్మజుని పెలిపొంది తీర్థయాత్రకుఁ బయలుదేరెను. కావున

నింద్రప్రస్థమునుండి హాస్తినాపురమునకు రాకపోకలకుఁ బట్టినకాలముగాక ప్రథమాంకమంతయు రెండుదినములు పట్టెను.

ద్వి-తృ-రంగమాఖరున. "వ్రతాంతంబున నాకృమానంబు సన్యాసినై యెవరికి గుర్తింపరాకయుఁ దేజోవంతుండనై యుండు" మని యర్జునునితో వర్గయును నచ్చరనడివెను. తృతీయాంకప్రారంభమున "సంవత్సరవ్రతము ముగిసెను. విప్రశాపంబనుభవించుచున్నాఁడ" నని యర్జునుఁడనుకొనెను. అర్జునుఁడు విప్రశాపమును సన్యాసియైయున్న మానమేయును భవించెను. కావున నామాసవిరాత్రితీయాంకముతోఁ బ్రారంభమాయెను. ఇకను చతుర్థాంకపట్టరంగమునందు దేవకీవసుదేవులు సుభద్ర నాఁజమును కొవ్వగించునప్పుడాతఁడు, "నాళ్ళావను తమన్నదిలోదని తీతినది" యని తననిది యావము వారలకెఱింగించెను. కాఁబట్టి చతుర్థాంక పట్టరంగమునకి మాసము రెండుదినములకొయ్యెను. ఆదినమునసే సుభద్రార్జునులింద్రప్రస్థమునకుఁ బ్రయాణమైరి. దీనివలనఁ ద్వితీయ చతుర్థాంకముతోక నెలయాద రెండుది

నములు పట్టెనని స్పష్టపడుచున్నది. తృతీయాంకప్రథమరంగమున నర్జునుడు "సంవత్సరవ్రతము ముగిసె"ననుకొన్నందున ప్రథమాంకాంతమునుండి తృతీయాంక ప్రారంభమువఱకు ననఁగా ద్వితీయాంకమంతయు నొకసంవత్సరము పట్టెను.

చతుర్థాంక షష్ఠరంగాంతమునుండి పంచమాంక ద్వితీయరంగమువఱకు సుభద్రార్జునులు ద్వారకనుండి యింద్రప్రస్థమునకువచ్చిన కాలముపట్టెను. పం-ద్వి-రంగమున సుభద్రార్జునులొకరితరువాతనొకరు కుంతికగపడి వారందఱు వెంటనే చతుశ్శాలకరిగిరి. పం-ద్వి-రంగమునుండి పం-తృ-రంగమువఱకు నొకదినమునైనఁ బట్టవలెను. ఏలన బలరామాదులు సుభద్రార్జునులు ద్వారకను విడచినదినముననే యుగ్రసేనునిసభలో వాదించి సుభద్రార్జునునికిచ్చుటయే యుక్తమని స్థిరపఱచుకొనిరి. ఆమరునాఁడే వీరింద్రప్రస్థము బయనించిరి రనుకొందము. అట్లయిన వీరును సుభద్రార్జునుల వేగముననే వచ్చినయెడల వారికొకదినము వెనుక రావలయును. ఇంద్రప్రస్థమునకుఁ [illegible]

[illegible]ములు వచ్చినదినమునందే సుభద్రార్జునుల వివాహము జరుపఁబడినయెడల నదియొకదినము [illegible] పట్టును. కనుక పంచమాంక మంతయు ద్వారకనుండి యింద్రప్రస్థము జనుటకు [illegible] [illegible] యొకటిరెండు దినములు పట్టవచ్చును.

ఇట్లు పై సంగతులన్నియు నాలోచింప సుభద్రావిజయనాటకమునందలి కథయంతయు సంవత్సరమునకుఁ బైఁబడియున్నది. ఇంద్రప్రస్థమునకును హస్తినాపురికిని ద్వారకకును గల దూరములను మనమెఱింగి యుప్పటి ప్రయాణసాధనములు ప్రకారముగా దేశములకు రాకపోకలు చేయుటకెంతకాలమగునో నిర్ణయించి యీనాటక కథాకాలమును సరిగా నిర్ణయింపఁగలుగుదుము. దీనివలన నీకథాకార్యములన్నియు [illegible] లమునందు జరిగెనట్లు స్పష్టపడుచున్నది. ఇంతవఱకుం గాలైకత్వమును కవిగారు వహింపలేదు. ఇదియొక దోషముగాదు.

గుణాగుణప్రదర్శనము (Characterisation)

నాటకమునందు నటులవలనఁ బ్రపంచధర్మములెల్ల వారలకుఁ గన్నులఁ గట్టినట్లు [illegible] [illegible] ప్రపంచధర్మములు మన

ష్యుల గుణాగుణములవలన నేర్పడుచున్నందున
ను, నాగుణాగుణప్రదర్శనమే నాటకమునందు
ముఖ్యావశ్యకమయియున్నది. ఏనాటకకర్త
లోకమున స్వాభావికముగా మనుష్యుల గుణా
గుణములెట్లుండునో, యవి యామనుష్యులయవ
స్థలనుబట్టి యెట్లుమారుచుండునో, యావిధము
ల్లఁ బాత్రలయొక్క సంభాషణలవలనను చర్యల
వలనను గరతలామలకముగఁ జూపించఁగలఁడో
యతడే గొప్పనాటకరచనాసమర్థుండని పేరొం
దును. మానవగుణాగుణపరివర్తనములేని నాట
కమంత ప్రసిద్ధవంతముగాదు. ఇట్టిగుణాగుణ
పరివర్తనమువలననే యాంగ్లకవియగు షేక్స్పి
యరు మిక్కిలి ఖ్యాతిగాంచెను. సుభద్రావిజ
యమునందిట్టి గుణాగుణప్రదర్శన మతిరమ్యము
గాఁ జేయఁబడినది. అదియెట్లో నాటకమందలి
ముఖ్యపాత్రలను గొన్నింటిని గ్రహించి పరి
శీలించిచూపెద.

—ప్రధానపాత్రలు—

విజయుఁడు—

సుభద్రావిజయనాటకమునందుఁ గథా

నాయకుఁడు విజయుఁడు. సంస్కృత నాటకము
లయందునాయకుఁడు మహాకులీనత్వము. మహా
భాగ్యము, ఔదార్యము, పరాక్రమము, నే
ర్పు, ధార్మికము, ఉజ్జ్వలత మొదలగుగుణములు
గలవాఁడుగా నుండవలెనను నియమముగలదు.
అట్టినియమమును తెనుఁగునాటకములయందుఁ
గూడ పాటించుచున్నవారు. పైఁజెప్పిన లక్ష
ణములన్నియు నర్జునునియందుఁగలవు. ఈతఁ
డు కులమున క్షత్రియోత్తముఁడు. భాగ్యమున
ధర్మరాజానుజుఁడు. ఔదార్యపరాక్రమ వైద
గ్ధ్యధార్మికోజ్జ్వలతల కితఁడాటపట్టను విషయము
లోకమెల్ల నెఱిఁగినదియే. ఈనాయకుఁడు నా
లుగువిధములుగా నుండును. ధీరోదాత్తుఁడు,
ధీరోద్ధతుఁడు, ధీరశాంతుఁడు, ధీరలలితుఁడని
నాయకభేదములు. అందుధీరోదాత్తుఁడుత్తమ
నాయకుఁడు. ధైర్యవంతుండు, ఆత్మస్తుతిలేని
వాఁడు. కరుణాళుఁడు, సాత్వికుఁడు, గాంభీర్య
శాలి, గర్వరహితుఁడు, సత్యసంధుఁడు, క్షమా
సంపన్నుఁడు ధీరోదాత్తుఁడనఁబడును. నాటక
మునందర్జునుని గుణగణంబులచేత నాతని
ధీరోదాత్తుఁడనవలయును. [illegible]

స్నానాది తీర్థంబులు దీర్ఘమార్గము లగుటయు, ద్వారకాపురి భటులు దన్ను దర్శించిన పురవాసుల [illegible] నంతయును [illegible] చుటయు, సీతాన్వేషణ [illegible] ములుగ్గడించుచున్నవి. తాను నిర్ణయించుకొన్న ప్రతిజ్ఞాపరిపాలనార్థము [illegible] తీర్థయాత్రలు నేగుటయే యాతని సత్యసంధతకు దృష్టాంతము. ఉలూపి, యర్జునపురమండలి [illegible] ని పతివర్తన [illegible] గాంభీర్యము [illegible] ను విష్ణునిపై [illegible] సీవా సర్వేన కార్యములకు నీవే [illegible] చుచుండుము ని. యజ్ఞసేని యథేచ్ఛ [illegible] సాత్వికము, సర్వసాహిత్యము [illegible] మానసపన్నతయు, "ధర్మా! సన్యాసి రాజా! సర్వభూతదయాపరా! గురిష్ఠములని [illegible] నన్ను నీ [illegible] నా [illegible]!" ని [illegible] దనతే రక్షించుకొన యోగుట యాతని [illegible] త్వము [illegible] కున్నత్వముగా దెలియజేయుచున్నవి. ధర్మాచరణ [illegible] తనయున్న [illegible] యుధిష్ఠిరునితో నీతడు పలికిన సంవాదమువలనను సీతాదేవి [illegible] మాతృప్రేమ తనతల్లి [illegible] [illegible]

జేటకల్లయగుచున్నవి. అందుచేతనే యల్ల నారదు నీతిదుత్తమ నాయకుడుగా నెన్నబడుచున్నవాడు.

కాని యజ్ఞసేనుడిన్ని గుణములుగలిగి యున్న పరిపూర్ణగుణవంతుడే నాయని కొందఱు శంకించవచ్చును. పాశ్చాత్యది ఋషిసమునందొక్క స్త్రీని గాఢముగా వలచిన నాయకునే యుత్తముడనుకొందురుగాని పరస్పర [illegible] లవతి పెక్కుస్త్రీలయందు సమానముగా వలపుగల దక్షిణనాయకుని నంగీకరింపరు. దక్షిణనాయకత్వము గ్రంధములందన్ని లోకానుభవములలో నసంభవమనితోచెడి. ఒక్కయువతిపై గాఢానురాగముగల పురుషుడే పరిపూర్ణగుణవంతుడగుగాని పెక్కుయువతులం దే డబిన మహానుభావుడు పరిపూర్ణ గుణియెటుగును? ఇప్పుడజ్ఞసేనుడు సుభద్రను, ఉలూపిని గూడ వివాహమాడెను. ఆయన తాను వివాహమాడిన భార్యల సమానముగా ప్రేమింపవలెనుగదా. దక్షిణనాయకత్వమాయనయందు గలదా? సుభద్రను గాఢానురాగముగా వలచి [illegible] పద్యంబులోనుండి [illegible] బరిసె

ణ మగుట యీతని పరిపూర్ణత్వమునకు లోప
ముగాదా? ఈసందేహమే సుబ్బారాయకవి
గారికిఁగూడఁ గలిగెను. ఈవిమర్శనమంతయుఁ
కవిగారికి నేఁజెప్పి వినిపించితి. నాయుద్దేశము
విజయుఁడులూపిని వివాహమాడినను బరిపూ
ర్ణుఁడేయని. ఏలన, నీతఁడులూపి నెంతయు వలచి
వివాహమాడలేదు. ఉలూపియే యీతనివలచి
తన్ను వివాహమాడవలెనని నిర్బంధించెను.
మొట్టమొదట యర్జునుండందుల కియ్యకొన
లేదు. అప్పుడులూపి తానర్జునునకుఁ బ్రాణదా
త్రియయ్యెననియు, నట్టి మహోపకారమునకుం
బ్రత్యుపకారముగా నర్జునుఁడు దన్నుం బెండ్లా
డవలెననియు, నట్లాతఁడు పెండ్లాడకున్నఁ దాను
మరణించెదననియు నుడివి తుట్టతుదకుఁ దనప్రా
ణములం బోగొట్టుకొనుటకుగూడ సిద్ధపడెను. అ
ట్టి సమయమున నర్జునుఁడు గడుఁజింతించి,
“యశస్వీ! నాకుఁ బ్రాణంబులొసంగిన వనితే
నాకై మరణింప సమకట్టినది. నావలనఁ దాను
బ్రత్యుపకారము గోరుచున్నది. ఇప్పుడీమెను
నేనుపేక్షించిన నీమెమరణించును. నాకప్పుడుప
కార మొనర్చినవారి కపకారము చేసిన పాపము

సంభవించును. కావున నావ్రతభంగమునకైన
నోర్చియీమె ప్రాణములు గాపాడవలె”నని
కేవలము కృతజ్ఞతా బుద్ధితో నర్జునుఁడామె
మనోరథమీడేర్ప నియ్యకొనెను. అతఁడంత
మాత్రమునులూపిని వలచి వివాహమాడలేదు.
కావున నర్జునుని పరిపూర్ణత్వమునకెంత మా
త్రము లోపమురాలేదు. ఇచ్చటఁ బరిపూర్ణత్వ
మనఁగా మానవుని కెంతవీలగునో యంతయే
యని గ్రహింపవలెను.

దుర్యోధనుఁడు—

దుర్యోధనుఁడు దుష్టచతుష్టయములో
మొదటివాఁడు. అర్జునునియందెన్ని సుగుణము
లుగలవో యన్ని దుర్గుణములీతనియందుఁ గలవు.
తాను విశుద్ధకుల సంభూతుఁడనియు నుత్తమక్ష
త్రియుఁడనియు రాజరాజనియు, సింహాసనార్హుఁ
డనియు నాత్మస్తుతిఁ జేసికొని యాదవులను బశు
పాలకులు మత్తులని నిందించుట యీతనిగర్వా
హంకారములను వెల్లడిచేయుచున్నది. ఇతఁడు
ధనలోభముచేతఁ దనదాయాదులైన పాండవు
లకు రావలసిన దాయభాగము విభజించివారి
కీయక వారలతో నిష్కారణవైరమును బెంచి

కాని వారిని జయింపఁగలఁడనెను. పాండవులకీత
డికి శత్రువులెట్లయిరని కనుఁగొనియడుగ ''శ్రీకృష్ణ
ధరుఁడుండఁ శ్రీకృష్ణుండ నేనని'' యను బుద్ధియును
సీత్వదోషగిన పతివ్రతరముకాద నీతినిక్కుండ
గమునకు మేరలేకుండెనని లోచ్చక మానదు.
కుంతీభర్త పాండవులలో ''మేరునుమ్మాన'' మైన
యర్జునుని బాంధవులనుండి వేరుపఱచి దూ
రనిం బఱపినవాఁగాని పాండవులెల్ల నశింపరని మొదటి
యర్జునుని వేరుపఱచి వధియింపఁ బ్రయత్నిం
చెను. వనితాపేక్షకు ధనముతప్ప కోర్కెలు
దార్ఢ్యములేదని, తాను ధనవంతుఁడై నందునఁ
దన్ను దప్పక సుభద్రి వరించునని విశ్వసించుచు
కొని, చంక లెగరవైచి తమన్నననామెను బెండ్లాడం
బోవుట తన యరసికత్వమును, లోకమునందుఁ
గార్యసిద్ధికిఁ బౌరుషముతప్ప దైవయత్నము మొ
దలైనవి లేదని నమ్మి యర్జునుని హింసింపఁ
బూనుట తన యవివేకమును, విదితమగుచు
దంభమని వినియు వధి నిలువచ్చిన యామారా
చ దినంబులలో సైన సుభద్రికి వివాహము
నంగీకరించి యుద్ధమై బయలుదేరుట తనయ
హంకారమును, జ్ఞానభీరుత్వమును, [illegible]

తిరస్కారమును, డంకాపై దెబ్బగొట్టి చాటుచు
న్నయది. తోడివీరులఁగు కర్ణుడాదుదానితో నా
యుద్ధమది మరలిపోవ, నీతఁడు వీరాగ్రేసరుల
కెల్లం దలవంపులు ఘటిల్లునట్లాడుదియైన సుభ
ద్రితో యుద్ధమునలిపి. యామెవలన నోడింపఁ
బడి బద్ధుండగుటంజూడ, నీయసరసికత్వము, పి
రికత్వము నాశ్చకనోమె నోచికొనినవవి తెలియు
చున్నది. మఱియు ననంతుష్టియు, నాత్మపరా
యణత్వము, మాత్సరము మొదలైన దుర్గుణము
లన్నియు నాలవాలమైయుండెనని సౌబలకమునందచ్చ
టచ్చటం గానుపించును. ఇంతటితో నీదుష్టుని
కుచేష్టితంబులకు సెలవిచ్చి యాతని సాచార్య
త్వము వహించిన బలరాముని గుణగణంబుల
సొంచుక వర్ణింతము.

బలరాముఁడు :—

బలరాముఁడు దుర్యోధనునికి గురువు.
యాదవరాజు. శ్రీకృష్ణునియన్న. తన చెల్లె
లగు సుభద్రిని యర్జునునికిఁగాక దుర్యోధనుని
కిచ్చి వివాహము చేయవలెనని ప్రయత్నించెను.
పరమదుష్టుఁడైన దుర్యోధనునకుం గురువైనను
నీతఁడంత మాత్రము దుష్టుఁడుగాఁడు. కాని మా-

లేఁడు లోకానుభవము చాలనివాఁడు. వయసు వచ్చినదియు, విద్యాబుద్ధులు నేర్చినదియు నగు సుభద్ర యభిప్రాయము నొక్కింతయు నెఱుఁగ లేక యల్లెఱుఁగుటకైనఁ బ్రయత్నింపక, యల్లెఱుఁగవలసియున్నదియను సంగతినయినఁ దెలియక తానే స్వతంత్రించి కాకిముక్కున దొండపండు గట్టునట్లామె కసహ్యకరమై కురూపియైన పరునింగూర్చి యాతనిఁ బెండ్లాడుమని యామె నెంతయు నిర్బంధించి సంతాపము గలుగఁ జేసెను. సుభద్ర దుర్యోధనునిఁ బెండ్లాడినఁబట్టమహిషియై రాజ్యసుఖంబు లనుభవించుననియెంచి యామెమేలుకోరియే వర్తించెనుగాని మఱియొకటి కాదు. దుర్యోధనుని దుష్టత్వము, సుభద్రకాతనియందలి యసహ్యము నెంతమాత్రము పాటించినవాఁడుగాఁడు. అట్లొనర్చుటవలన సుభద్ర విషయమున తానుగోరినమేలంతయుఁ గీడయి తుదకామెను బ్రాణాపాయకరస్థితిలోనికిందెచ్చెను. దీనికంతయుఁ గారణము బలరాముని బుద్ధిలోపమే కాని వేఱొండుగాదు. తుదకుఁ దనబుద్ధిమాంద్యమునకుం దగినశిక్ష తానే పొందెను.

శ్రీకృష్ణాదులితని నొకవెఱ్ఱివెంగళయ్యనుజేసి, చివరవఱకును బెద్దఱికమీతనియందె యుంచినట్లు నటించి, సుభద్రను దుర్యోధనునకిచ్చెదనన్న వందలుందలయూచి, సమయమువచ్చినప్పుడీతనిం ద్రోసిరాజుచేసి సుభద్రనర్జుననకేయిచ్చినారు. చూచితిరా కవి బలరాముని నెంత హాస్యాస్పదునింగావించెనో. He introduced the humorous element in the characterisation of Balarama. నాటకమందు హాస్యరసమెల్ల బలరాముని గుణపోషణమునందే చూపట్టుచున్నది. పైకిచూచుటకు హాస్యమంతగా లేకున్నను, బాగుగనాలోచింప, బలరాముని చేష్టలును నాతనియెడలఁ దనబంధువులెల్లరు వర్తించిన విధమును నెట్టివారికైన నవ్వుపుట్టింపకమానవు. దాసీలుసైత "ఇదుగో బలరాముడువచ్చెను. సుభద్రా! నిన్ను దుర్యోధనునికిచ్చున" ని యామెను మాటిమాటికి బెదరించుటఁజూడ బలరాముని వేళాకోళము చేయుటయే. పెద్దవాఁడనియు, గృహయజమానియనియు నోరెత్తకుండిరి కాని లేకున్న నీతనికిం దనబంధువులెల్లఁ జాటికప్పులు గట్టుదురా. ఆ

యున, బలరాముఁడు మనకనికరమునకుఁ బా త్రుఁడుగానున్నవాఁడు. సుభద్రనీయన నిష్కా రణముగా బాధించెనని మనమొకవేళ నీతనిపై నాగ్రహించినను, పిదపఁ సుభద్ర దుర్యోధను నిఁ బ్రేమించ లేదనియు, నర్జునునే వలచినదని యు నెఱిఁగినపిదప, “వివాహమునకు వలపుప్ర ధానమగుటనే నంగీకరించితి. సుభద్రయభిప్రా యముమాత్రము నేనెఱుఁగ. ఎఱిఁగియుండినఁ దదిష్టమునకుఁ బ్రతికూలుండనై వర్తించినాని సౌఖ్యముం జెఱుపయత్నింతునా. మనమందఱ మిందఱ ప్రస్తమైపోయి వివాహము నిర్వర్తింప వలసినదే” యని తుదకర్జునునికే సుభద్రనీయ నంగీకరించుటనుజూచి బలరాముని నిందించుట కు మనకెంతమాత్రము నోరాడదు. వివాహ మునుగూర్చి సుభద్ర యభిప్రాయమాతఁడెఱుఁ గవలసియు నట్లొనర్పలేదను గొదువయొక్కటి తక్క బలరామునియందు నేలోపము లేదు. ఈలోప మతిస్వల్పమయినను దక్కినవారెవ్వరు బలరామున కెదిరించి మాటాడ నెఱచి యూర కున్నయెడల సుభద్రకు సంతాపము హెచ్చి ప్రా ణాపాయకరస్థితి వాటిల్లెను. అయినను దైవవ

బలరాముఁడు సుభద్ర యభిప్రాయమెఱిఁగిన తరువాత నామెయిష్టానుసారము వర్తించెను గాన బలరాముఁడెల్లవిధములఁ బూజార్హుఁడే.

ఈయనశిష్యుఁడగు దుర్యోధనుఁడుగూడ నట్లగునా? కల్ల. దుర్యోధనుఁడు మొట్టమొదట నుండియుఁ బాండవుల ద్వేషించి వారివినాశము గోరుచు సర్వవిధముల నర్జునునిఁ జంప నుద్యో గించెను గాన నెంతమాత్రము పూజార్హుఁడుగా డు. మనసానుభూతికిఁ దగఁడు.

శ్రీకృష్ణుఁడు—

శ్రీకృష్ణుఁడు బలరాముని తమ్ముఁడు. యాదవరాజు. మిక్కిలి లోకానుభవముగల వాఁడు. ఆగతానాగతముల నెఱిఁగినవాఁడు. బలరామునకు దుర్యోధనునందెట్టి యభిప్రాయ మో శ్రీకృష్ణున కర్జునునియందట్టి ప్రేమయు. మొదటినుండియు సుభద్రనర్జునున కీయుటకె యాతఁడు ప్రయత్నించెను. బలరాముని బట్టుతో బెట్టి యతివేషముననున్న విజయుని బలరాముని యాజ్ఞనొందియే సుభద్రాంతఃపురోద్యానమున నిలిపి సుభద్రయే యతికి సేవకురాలుగా నుండు నట్లేర్పాటుచేసి, సుభద్రార్జునుల కేకాంతము

గూర్చిన శ్రీకృష్ణుని నేర్పరితనముం గొనియాడుటకు వేనోళ్ళయినం జాలవు. ఉగ్రసేనసభాస్థలిలో సుభద్రపక్షముఁబూని శ్రీకృష్ణుఁడు నుడివిన సంగతులాయన బుద్ధిచాతుర్యమును, లోకానుభవమును దూరదృష్టియు వెల్లడిచేయుచున్నవి.

కర్ణుఁడు—

కర్ణుఁడు దుర్యోధనుని మంత్రులలో నొకడు. గ్రహచారవశమున నీతఁడు దుష్టచతుష్టయములోఁ జేరెనుగాని లేకున్న నర్జునునితోఁ దులయైనవీరుఁడు. ఇతఁడు పరాక్రమము నెఱపి కార్యసాధన మొనర్ప నెంచును గాని దుర్యోధనుని వలె మాయోపాయములచేఁ గార్యసాధన మంగీకరింపఁడు. అక్కట తన దుర్యోధనునితో నీతఁ డెంతసేపు చెప్పినను రణమొనర్చి పాండవుల వధించుటయె కాని శకుని వలె మాయోపాయములచేఁ బాండవవధ యొనర్ప వలెనని కాదు. ఈతనికి బలరామునికంటెను దుర్యోధనునకంటెను లోకజ్ఞాన మెక్కువ కలదు. "కన్యావరయతే రూపమ్" అను సంగతి నెఱిఁగి దుర్యోధనుఁడు రూపవంతుఁడు గావందున నాతఁడు సుభద్రనుఁ గోరుట యు

చితముగాదనియు, నొకవేళ సుభద్రను బలవంతముగ వివాహమాడిన నామె పాత్రాతనికిం బలవంతపుఁగవితయగుననియు నుడివెను. ఈయన యందుత్తమ వీరలక్షణంబు లనేకంబులు గలవు. ఆడుదియగు సుభద్రతో దుర్యోధనుని వలె యుద్ధమొనర్చుట కెంతమాత్రమంగీకరింపక యురిగెను. అర్జునుఁడు మృతినొందెనను వార్త విని దుర్యోధనాదులు సంతసింపుచుండ, జగదేకవీరుండగు విజయునితోఁ బోరాడి యాతని నోడించి వీరవిఖ్యాతిఁ గాంచనున్న తానును నాతని వలె కీర్తిరహితమృతి నొందవలసివచ్చెనుగదా యని చింతించెను. దుర్యోధనుని కెన్నడయిన నిట్టి నిజమైన కీర్తి సంపాదించు కోరిక కలిగెనా? దుర్యోధనాదులతోఁ జేరుటవలనఁ గర్ణునకపయశంబు వాటిల్లెనుగాని కర్ణునివంటి వీరపురుషుని ముల్లోకంబులఁ గానము.

—స్త్రీపాత్రలు.—

సుభద్ర—

నాటకమందలి కథానాయిక సుభద్ర. ఈమె వివాహముగాని కన్యక. ఇట్టినాయికవర

కీయుపనాయికతోఁ జేరును. ఈమె యుచితజ్ఞతయు, నార్జవము, శీలము, సౌందర్యము గలిగి నూతనయౌవనము బొందిన ముగ్ధ. తనయన్న భార్యయగు సత్యభామయొద్ద విలువిద్య నేర్చి యవ్విద్యావలనఁ దన్నుఁ బట్టవచ్చిన దుర్యోధనాదుల నోడించెను. మొదటినుండియు నీమె తన మేనత్తకొడుకగు నర్జునునిఁ దనప్రాణపతిగా నెంచుకొని యాతనియెడల నవ్యాజప్రేమఁ గలిగియుండెను. [illegible]ని వలచుటలో నీమె యాతని, "...జగా సరిగంచు చేలమ్ముల్ సెలువంపు హావంబులను శ్రీయును రాజ్యము భోగసంపదల్ ! లలిత పురూపమున్ మొలకవిలాసము." గణింపలేదు. కేవలమాతని గుణసంపదయు, మహిమాతిశయము నెంచుకొనెను, అర్జునుడు రాజ్యము విడిచి సన్యాసివేషంబున తిరుగుచున్నను నీమె యాతని సత్ప్రవర్తనాచరణంబునకై యుప్పొంగుచుండెను గాని యాతని ధన రూప లోపంబుల నెంచలేదు. "ఘటసంభవుని చలాపటలికి మెచ్చనే" యను పద్యము యతీశ్వరునితో నుడివి తనమనోహరునిచే ధరింపఁబడుట [illegible]

రమని వచించెను. ఈమె సర్వకార్యములయందును మానస, భాషణ క్రియలలో మానసమే ముఖ్యముగా నెంచుకొన్న యవ్యాజధర్మజ్ఞురాలు. మానసమునఁ దన దేహమర్జునునకుం దానమొసంగుటచే నది తిరుగ మఱియొవ్వరికొసంగినను జెల్లదను నిశ్చయముచేఁ బ్రవర్తించెను. క్షత్రియవంశజయగుటవలన నీమె ధైర్యసాహసములు మెండుగాఁ గలిగియుండెను. బలరాముఁడీమెను దుర్యోధనునకీయ నిశ్చయించి వివాహముహూర్తము స్థిరపఱచినప్పుడు తన చెలికత్తెయగు శారదను సాయుధపరికరంబగు రథమునొక్కక్షణములో నాయత్తముచేసి తెమ్మనుటయే యామె ధైర్యసాహసంబులకు సాక్షి. ఈవిషయమునఁ నీమె తనయన్నమాట నతిక్రమించుటచే యవిధేయతగల చిన్నదియని నుడువుటకు వీలులేదు. తల్లిదండ్రులును శ్రీకృష్ణుడును నీమెకు హితులై. బలరాముని సుభద్రకంటె వారె యెక్కువగా ధిక్కరించిరి.

ఉలూపి—

ఉలూపి నాటకమునకొక యుపనాయిక

ఈమె నాగకన్యక. పాతాళలోకమందలి భోగవతీపురమీమె వాసస్థానము. ఈమె వివాహిత కాకున్నను ప్రౌఢవలెసంచరించినది. ఈమెయర్జునుని రూపరేఖావిలాసాదులు విని చొక్కియాతనివరించెను. ఈమె ప్రేమకు విజయుని సౌందర్యమే కారణము. సుభద్రవలె నీమెగుణమె ప్రేమకుఁ బాత్రమనియెంచక రూపమె ప్రేమపాత్రమని యెంచుకొనెను. అర్జునునితోఁ బొందుసలిపి యానందించుటకై పెద్దకాలము వేచియుండి తుదకాయనంగూడి సంతసించెను.

సుభద్రావిజయనాటకమందలి కథను నడిపించుటకు ముఖ్యకారణములూపియే. ఈమె లేకున్న నాటకము సుభద్రావిజయముగాక విజయవిలయముగా నోపియుండును. విజయునిఁజంపుటకు దుర్యోధనుఁడు పన్నినకుట్రల నన్నింటినీమె తనమాయాబలంబున నెఱిఁగి యవియన్నియు నిష్ఫలదంబులుగా నొనర్చి సంతతమర్జుననిఁ గాపాడుచువచ్చెను. అర్జునుఁడు మొదట తీర్థయాత్ర వెడలునపుడు వానితోఁగూడఁ దైర్థికవేషంబులనేగు దుర్యోధనుని భటులవలన ఆతనికపాయము వాటిల్లకుండఁ గమలనాభుఁడను దనభటునంపి యర్జునుగాపాడినది యులూపియే. మాయవేషధారులగు దుర్యోధనభటులు విజయుని గంగలోఁద్రోయ నాతనిఁగాపాడి యెత్తి తెచ్చి ప్రాణములు రక్షించినది యులూపియే. అర్జునునకు జలచరంబులవలన నెట్టికీడు గలుగకుండునట్లు వరమొసఁగి సౌభద్రతీర్థంబున మకరంబుల వాతఁబడకుండ రక్షించినది యులూపియే. తనతల్లి మరణించెనని యొకకల్లవార్తఁదెలిపి తన్నొక కీలురథమెక్కించి చంపనుద్యోగించిన సుకేతాదులవలలోఁ బడకుండ నారదవేషంబున నొకభటునంపి యర్జునునిఁ గాపాడినది యులూపియే. చివరకు దుర్యోధనాదులవలన నర్జునునకు హానికలుగకుండ వారిని బంధించి యుగ్రసేనుని సభకు వారలనంపినదియు నులూపియే. కావుననాటకమునందులూపి ప్రాముఖ్యత యింతింతని వర్ణింపనలవికాదు. ఆమెలేకున్న నిట్టినాటకమే యుండదు. ఉలూపి చర్య సర్వవిధములఁ గడుశ్లాఘనీయము.

శారద—

శారద [illegible]విశారద. ఈమె సుభద్రా

దేవి చెలికత్తె. తనయజమానురాలియెడలఁ బ్రేమయు విశ్వాసముగలిగి సంతతమామె మేలెకోరునట్టి యుత్తమగుణురాలు. విజయునిఁగాపాడుటకులూపి యెంతయావశ్యకమయ్యెనో సుభద్రను రక్షించుటకు శారదయునంతయావశ్యకమే. శారదలేకున్నను నీనాటకము సుభద్రా విజయముగాక సుభద్రావిలయముగా నొప్పియుండును. దుర్యోధనునకుం దన్నువివాహమొసర్తురను జింతలో నిరంతరము సుభద్ర మునిగియుండ నామెకెడతెగని ధైర్యముచెప్పుచు నర్జునుపైన సుభద్రకున్న మోహపాశము తెగకుండ గట్టిపఱచుచు ననవరతమామెను సంరక్షించినది శారద. యతీశ్వరునియందు సుభద్రకుఁ గలిగిన యభిలాషకుఁ గారణములుగల్పించి, యాతని యర్జునుని లక్షణంబులు పలకించి యాతని గుట్టు వెడలునట్లు ప్రశ్నించి, సుభద్రకు ధైర్యము చెప్పి, "మరణించెద లేక యూరు వెడలి పోయెద''నని మూర్ఖప్రసంగములు సేయ మించివచ్చినదని సుభద్ర వ్రాసిన యర్జునుపటమునకే జడలు గాషాయవస్త్రములు గల్పించి యవిసుభద్రచేతనె తొలఁగింపఁజేసి యతీశ్వరునే యర్జు

నుగా నిరూపించి తననేర్పుఁ బ్రకటించి, "శారదా! నీపుణ్యమునఁ బ్రతికితి'' నని సుభద్రచే ననిపించినది శారదయే. రేవతి, రుక్మిణి, సత్యభామల సంభాషణలో బలరాముఁడుతప్ప తక్కిన సుభద్ర బంధువులెల్ల నామెనర్జునునకే యియ్యఁదలఁచిరనివిని యతీశ్వరుఁడే యర్జునుఁడని మఱింతస్థిరపఱచి సుభద్రను నిలువఁబెట్టినది శారదయే. తుదకు బలరాముఁడు ప్రవేశించి సుభద్రను స్వాములవారివద్ద సెలవిప్పించి శ్వేతభవనంబునకుం దోడ్కొనిపోవ సిద్ధముగానున్నప్పుడు సుభద్ర ప్రాణాపాయకరదశయందున్నదని యెఱిఁగి "పడెడుగండివి చిన్న గులకరాయి యునాగుటకలదు. నేనొకయుపాయముచేసెద'' నని దుర్యోధనుఁడు వచ్చుప్రొద్దును బలరాముఁడాతని నెదుర్కొనఁబోవు ప్రొద్దును లెక్కించి బలరాముఁడున్న కాలములో స్వాములవారి దర్శనముగాకుండ జాలముచేసి సుభద్రను శాశ్వతదుఃఖమునుండి కాపాడినది శారదయే. ఉలూపి, శారదలు నాయకానాయికలకు జీవనాధారములుగా నొప్పియుండిరి.

—దైవపౌరుషముల పరిశోధన.—

Conflict between character and accident.

ముఖ్యముగా నెన్నవలసిన పాత్రిలయొక్క గుణాగుణములను విమర్శించియున్నాము. తక్కిన పాత్రలయొక్క గుణములనుఁజదువరులే యెఱింగికొందురుగాక. ఈసుభద్రావిజయనాటకము బాగుగ నాలోచింప దైవపౌరుషముల యొక్క పరిశోధనగాఁ దేలుచున్నది. దుర్యోధధనుఁడు మొట్టమొదట,

"తే॥ బుద్ధిబలమొక్కటియెయగుఁబురుషబలము।
పౌరుషము నాశ్రియించి దైవంబుతిరుగు।
దైవమునకెప్డులేదు స్వాతంత్ర్యమెందు।
దైవమునె నమ్మియుండిన దైన్యమొదవు॥"

అని తనబుద్ధిబలమునె నమ్మియర్జునునిఁ జంపుటకుఁ బ్రియత్నించెను. తనయత్నము నెరవేరినదనియె చివరవరకుఁ గుతూహలుఁడైయుండెను. అట్లుండఁ గ్రమక్రమంబున నర్జునుఁడు జీవించియుండుటయు, సుభద్రనర్జునుఁడేకొని పోవుటయుఁ, దానొనరించిన దుష్కార్యములెల్లఁ బయలువెడలుటయుఁ దానునుబద్ధుఁడై మానమెల్లఁ

జెడి జీవచ్ఛవంబుగా మారుటయు మొదలుగా గల దైవకృతంబులనారసి తుట్టతుదకు,

"తే॥ దైవముహుళిక్కి యనెడి తాత్పర్యమునను।
బురుషకారంబొనర్చితిఁ బూర్ణముగను।
వ్యర్థమైపోయె బుద్ధియుఁ బౌరుషంబు।
దైవమేపరమంచును దలఁచువాఁడ॥"

అని తనంతటతానే పరితపింపసాగెను. లోకములో సకలకార్యములయందు దైవపౌరుషము లావశ్యకములు. ఒకటినివిడిచి వేఱొకటి యుండుటయరుదు. పురుషుఁడెంత బుద్ధిమంతుఁడైనను దన కార్యమెంత చక్కఁగా నెరవేర్చినను దైవబలమెచ్చటనో యొకచోటఁగూడి యుక్కార్యఫలంబు నశింపఁజేయును. పురుషుఁడు తగుప్రియత్నములు సలుపకున్నను గొన్నివేళలయందు దైవానుకూలముననె మనకాశ్చర్యము గలుగునట్లు గార్యఫలములు గలుగుచుండును. దుర్యోధనుని కార్యజాలముల దైవపౌరుషములెట్లు చూపట్టినవియో వివరముగాఁ బరిశీలింతము.

దుర్యోధనుఁ డర్జునునిఁజంపఁ బూర్ణమైన ప్రియత్నమొనర్చెను. ద్రౌపది విషయం

బునఁ బాండవుల సమయంబువిని, యర్జును వెలుపలిచి వధింపనెంచి, కొందఱు రాక్షసులు వృద్ధులై, బ్రాహ్మణుని గోవులుహరించునట్లొనర్చి, యాకారణంబున నర్జునుఁ బాండవులనుంచి వెలుపలిచి యాతఁడు తీర్థయాత్రకేగునట్లు చేసెను. పిమ్మట దుర్యోధనుని భటులు తైర్థికవేషంబుల నర్జును వెన్నంటి యాతఁడు నిద్రించుతఱి నాతని గంగలోఁ ద్రోచిరి. ఇంతవఱకు దుర్యోధనుని పురుషకార మప్రతిహతముగఁ గొనసాగెను. ఇప్పుడర్జునునకు దైవబలము సహకారియయి దుర్యోధనుని కార్యమును నిష్ఫలదంబొనర్చెను. గంగాతీరమునకు దైవికముగా నలూపి యరుదెంచి యర్జునుఁడు నీటమునిఁగి చావకుండ రక్షించెను. దైవము పౌరుషము నోడించెను.

పిమ్మట, అర్జునుఁడు పంచతీర్థముల కేగుచుండ నాతని మకరంబులబారిఁ ద్రోయుఁడనియు, నొకవేళఁ బ్రతికిన సుభద్రాపేక్ష మానుకొనునట్లు వికారస్వరూపమునొంద శపింపఁ జేయుఁడనియు దుర్యోధనుఁడు తనభటులకు విధించెను. వారట్లు విజయుని నీళ్ళలోఁ ద్రోచిన

నిదివఱకే యేజలచరంబులనుండియు నర్జునునకు బాధకలుగకుండునట్లులూపి యొసఁగినవర ప్రభావముననర్జునుఁడు చావక బ్రతికియుండెను. దుర్యోధనుని భటుఁడగు రాక్షసుఁడు తీర్థమునందున్న బ్రాహ్మణునియందావేశించి యర్జునుని వికారరూపమునొందునట్లు శపించినను, వెంటనె యర్జునునివలన శాపమోక్షితలైన యుచ్చరలా వికారరూపము యర్జునునకు సతీప్రాప్తికిం గారణంబగుననియుఁ, దానువలసిన యప్పుడు తమ్ముందలఁచినఁ దన వికారరూపము మారి తొంటిరూపమువచ్చుననియు వరమొసంగిరి. ఇచ్చటంగూడ నులూపివరము, దేవతాస్త్రీలవరము, విజయునిపట్ల దైవికంబులై దుర్యోధనుని ప్రయత్నము వ్యర్థమొనర్చెను.

దుర్యోధనుని మూఁడవ ప్రయత్నములో దైవబలమతిస్పష్టముగాఁ గానుపించినది. అర్జునుఁడు సన్యాసివేషముతో రైవతమునకుంబోవుచుండ దుర్యోధనుని భటుఁడొక డర్జునుని సారథియగు సుకేతుని వేషముధరించి యంతరిపూరిత రథమును, గుంతిమరణించెనని యుధిష్ఠిరుఁడు వ్రాసినట్లు దుర్యోధనుఁడు వ్రాసినట్లు

కేతుయుఁ, గొనివచ్చి యర్జునునిసారథమెక్కించి యందిరికించి యాతని వధింపనుద్యమించియున్నతఱి దైవికముగా సారథియొక్క స్థానమున నర్జునుఁడే కూర్చొనెను. పిమ్మటఁ గొంతదూరము రథమరుగనంతలో నారదుఁ డెదురయ్యెను. ఆయనకు నమస్కరించుటకై యర్జునుఁడు రథమునుండి క్రిందికి దుముకు నెడ దైవవశంబున నాతఁడు రథయంత్రియొక్కస్థానమందె కేలూఁదెను. దాననర్జునునిఁ జంపవచ్చినవారందఱు రథమునందిరికికొనిరి. విజయుఁడు మాత్రము తప్పించుకొనెను. కావున నర్జునునిఁ జంపుటకై బుద్ధిబలమును నమ్మిన దుర్యోధనుని పురుషకార్యమెల్ల దైవముచేఁ బ్రతిహతమై చెడినందున నీనాటకము దైవపౌరుషముల పరిశోధనగాఁ జూపట్టుచున్నది.

నాటకశైలి (Style of the Play)

సుభద్రావిజయము కదళీపాకమునకును నారికేళపాకమునకును మధ్యదియగు వెలగపాకమున రచింపఁబడినది. ఇందలి శైలి కొంచెమించుమించుగ నన్నయభట్టారకునినాటి భాషాశైలింబో

లియున్నది. ఇందలి 'అనితిని, వినితిని' యను ప్రయోగములీ కాలములో నివి కావు. శైలియిట్లున్న నిందలి యర్థగాంభీర్యము, ధ్వన్యర్థము పండితమండలి కానందముగొల్పి యీగ్రంథము నుత్తమకావ్యములలోఁ జేర్చుచున్నవి. కాని యీనాటకము నాట్యరంగమునఁ బ్రయోగించుట కర్హముగ లేదు. దీనిని చదివియే యానందింపవలెను. అయిన 1914 సం॥ విశాఖపట్టణపుఁ గాలేజీలో నింటరుమీడియేటు సీనియరు క్లాసునకీ గ్రంథము నేను బాఠము చెప్పినప్పుడు నాట్యరంగమున సిద్ధానిందగు మార్పులతోఁ బ్రయోగించితిని. మార్పులొనర్పకుండఁ బ్రయోగించుటకిది వీలివ్వదు. పంచమాంకమున శ్రీకృష్ణుని వాదమెట్టివారికినిఁ దలనొప్పి కలిగించునని యెంచెద. కవిగారు నాటకశైలినిఁ గొంత సులభముచేసిన నిట్టి యుత్తమగ్రంథమెల్లవారలకు బోధపడి యాతనియశస్సు నాకాశము నంటఁ జేయదా. గద్యభాగమంతయుఁ బటుత్వముగ నర్థగాంభీర్యము గలిగియున్నది. కాని పద్యములు పెక్కుస్థలములఁ బటుత్వములేక నీరసములుగానున్నవి. ఈగ్రంథము కవిగారు

దుస్సహవ్యాధిపీడితులై దుర్బలులై యుండి
నప్పుడు రచించిరి కాన పద్యములెంచుక పాట
వంబున లోటువడినను నదియొక లోపముగా
మనమెంచవలదు.

కవిన్యాయ్యము. (Poetic Justice)

పాశ్చాద్విమర్శనమునందుఁ గవి న్యాయ్య
మని యొకటికలదు. కవిన్యాయ్యమునకు లోక
న్యాయ్యమునకుఁ గొంతభేదముగలదు. కవిన్యా
యమొకప్పుడు లోకన్యాయముననుసరించియుం
డును; మఱియొకప్పుడు దానికి విరుద్ధముగానుం
డును. ఈన్యాయముల రెండింటికింగల భేద
విరాక్రింది దృష్టాంతమువలనం దెలియును.

ఒకపెద్దమనిషి యొక వడ్డీవ్యాపారస్తుని
యొద్దఁ గొంతసొమ్ము బదులుపుచ్చుకొనెనుః
సొమ్మువరల మూఁడుమాసములు గడచినతో
డనే చెల్లించెదననియు నట్లు చెల్లింపకున్నఁ దన
గుండెయందలి శేరుమాంసము గోసియిచ్చెదన
నియు షరతుచేసికొని యావ్యాపారస్తునికిఁ బ
త్రము వ్రాసియిచ్చెను. పెద్దమనిషియొక్క
యవసరములాలాచి యాతనినెట్లయిన వంచింపవ

లెనని పూర్వద్వేషముఁ దలఁపోసి దుష్టుఁడైన
వ్యాపారస్తుఁడట్టి ఘోరమగు షరతుకోరెను.
నిర్ణీతకాలములో సొమ్ము తప్పక చెల్లింపఁగల
గుదునను దృఢధైర్యముతో నాపెద్దమనిషియు
నట్టి షరతునకొప్పుకొనెను. ఇట్లుండఁ గాలవై
పరీత్యముచే నాపెద్దమనిషి యన్ననాటికి సొమ్ము
చెల్లింపలేక తాను వ్రాసియిచ్చిన షరతుప్ర
కారము తనగుండెనుగోసి యందలి శేరుమాం
సమును వ్యాపారస్తునికిచ్చుకొనవలసివచ్చెను.
ఈసంగతి యాపెద్దమనిషి స్నేహితుఁడొకడువిని
తనమిత్రునికిఁ బ్రాణాపాయము వాటిల్లెనని
వెంటనె పత్రములో వ్రాయఁబడిన సొమ్మంత
యుఁ దెచ్చి వ్యాపారస్తునకిచ్చి తనస్నేహితునిఁ
బత్రమునందలి షరతునుండి విడుదల చేయ
మని ప్రార్థించెను. ఆవ్యాపారస్తుఁడతిదుష్టుఁడగు
ను పెద్దమనిషిని జంపనెంచినవాడు నోటవలన
నాసొమ్మంతమాత్రము పుచ్చుకొనక పత్రము
లోని షరతుప్రకారము పెద్దమనిషియొక్క
గుండెయందలి శేరుమాంసమే కావలెనని భీష్మిం
చుకొని యుండెను. ఇప్పుడేది న్యాయమో
విచారింపుడు.

న్యాయచట్టముల ప్రకారము నిర్ణీతకాలములో సొమ్ము చెల్లింపలేనందున, ఒప్పుదల పత్రమును అనుసరించి పెద్దమనిషి గుండెలో శేరుమాంసము గోసియీయవలసినదే. ఇందుకు భిన్నముగ నెవ్వరేమియుఁ జెప్పఁజనదు. ఏకోర్టునకేఁగిన నిదియే తీర్పు. దీని నెల్లోకన్యాయమందురు. అయిన న్యాయాధిపతి యిట్టి న్యాయము నా పెద్దమనిషి కొసఁగినఁ జూచినవారికిఁగాని, వినినవారికిఁగాని, మనస్సు సమాధానపడునా? ఇదియొక న్యాయమనిపించునా? ఏల యనిపించదు? ఆ పెద్దమనిషి వర్తకుని సొమ్మునపహరింపఁదలఁపలేదు. అతని స్నేహితుఁడు సొమ్మంతయుఁ గ్రుమ్మరించి వేయుచున్నాఁడు. దైవవశమున నన్నాటికి మాత్రము సొమ్మియ్యలేక యొకటి రెండు రోజులాలస్యమొనర్చెను. ఇంతమాత్రమునకే యా పెద్దమనిషిని జంపవలెనా? ఇట్టిదైవికములు నాపత్తులు వ్యాపారస్తునకు మాత్రము రావా? ఇంకా వ్యాపారస్తుఁడు పెద్దమనిషిని జంపుటకే యుద్దేశించెనుగాని, తన సొమ్ము రాబట్టుకొనఁగాదు. సొమ్ముపోయిననుసరే శేరుమాంసమే తనకుఁ గావలయును. ఇట్టి కోరిక లోకసామాన్యముగా

నుండక వ్యాపారస్తుని దౌర్జన్యమే తెలియఁజేయుచున్నది; కాన మనకది యంగీకారముగా లేదు. శేరుమాంసమే వ్యాపారస్తునకీయవలెనను న్యాయము మనకు న్యాయమనిపించలేదు.

ఇట్టిసమయమున మఱియొక న్యాయాధిపతివచ్చి 'వ్యాపారస్తుఁడా! పత్రముప్రకారము నీకు కావలసిన శేరుమాంసమీ పెద్దమనిషిగుండెనుగోసి తీసికొనుము. నేనందులకంగీకరించితి. కాని మాంసముగోయునప్పుడొక చినుకైన రక్తముగారకుండఁ జూడవలయును జుమీ. ఒకనెత్తురుచినుకైనఁ గార్చుటకు నీకధికారము లేదు. సమముగాఁ దూనికఁ దెచ్చి శేరుమాంసమే కోసికొనుము. నీవు శేరుమాంసముకంటె నొకపిసరైన నెక్కువ కోసినను, రక్తము కొంచెము పైకిఁ గారనిచ్చినను నీయిల్లు వాకిలి జప్తు చేయించి నిన్నుఁ జెఱసాలలో నుంతును. నీవడిగినంత న్యాయము నీకిచ్చితిని. నీపత్రములోని షరతు నే చెల్లించుకొనుము' ని నుడివెను.

అందుపైన నా వ్యాపారస్తుఁడు రక్తము గార్చకుండ మాంసముగోయుటయు, సమముగా నెచ్చుతగ్గులులేక శేరుమాంసమే గోయుట

యము ననుభవముగాపున నేమియుదోపక బిక్క-
చచ్చి చివరకు "అయిన నాకు రావలసినసొమ్మి
ప్పింపుడు. నేఁబోయెద" ననెను. అందుకున్యా
యాధిపతి "నీకెంతమాత్రము సొమ్ము రాదు.
నమ్ముగా శేరుమాంసమే నీకువచ్చునది. నీసొ
మ్మునిదివఱకే నీవువదలుకొంటివి; నీమాంసము
ను నేఁజెప్పినరీతిని గోసి తీసికొనుము"ని ప్రత్యు
త్తరమిచ్చెను. అప్పుడు వ్యాపారస్థుఁడు కంటి
కింపెడిన దేవడన్నై సొమ్మును మాంసముగూడ వద
లుకొని నెత్తిమీఁద గుడ్డవైచికొని మాఱుమా
టాడక పోయెను. ఇట్లావ్యాపారస్థునికి సొమ్మి
య్యక, యాతనిపరతుఁగూడఁ జెల్లించుకొనుట
కు వీలులేనట్లుచేసి యనువుట న్యాయమా?
అహా! మనమనస్సునకది న్యాయముగానె యు
న్నది. అయిన నిదియే కవి న్యాయము. ఏలన?
వ్యాపారస్థుఁడు దుష్టుఁడై పెద్దమనిషినినిష్కా
రణము చంపఁజూచెను. చంపఁదగినంత దోష
మాతనియందు లేదు. పెద్దమనిషివలన వ్యాపా
రస్థునకేమియు నష్టముగలుగలేదు. ఇట్టిస్థితిలో
నిర్ణీతకాలమునకు సొమ్ముచెల్లింపలేక మఱికొ
న్నిదినములతరువాతఁ జెల్లింపఁగలిగినను నదికే

క్కఁగొనక నిండుప్రాణముఁ దీయఁగడంగుట
వ్యాపారస్థునకుఁ దగియున్నదా? అతఁడట్లొనర్చి
న మనమది సహింపఁగలమా? ఇట్టిదుష్కృత
ము చేయనెంచినవానికేదేని శిక్షవలదా? తప్ప
కయాతఁడు శిక్షింపఁబడవలెననియే మనముగో
రుదుము. ఏనసాతనికదియే శిక్ష. తానొనర్చిన
దౌష్ట్యము తనపైన తిరిగి తన్నుసొమ్మునకు,
పరతువకు దూరముచేసినది. సర్వజనుల కంగీ
కారమగు నట్టిన్యాయము గవి తనగ్రంథమునం
దుఁ జూపక యాపెద్దమనిషిని పరతువప్రకారము
మాంసమునకై చంపించినయెడలఁ, గవితనగ్రం
థమువలన మనకు సంతోషముగలిగింపక చిం
తఁగలిగించెనని యాతని దూఱక మానము.
కావున నాటకకర్త తానుజూపిన పాత్రలయొ
క్క గుణచర్యలకుం దగినట్లు వారికి శిక్షకాని,
బహుమతికాని, చూపనియెడల నానాటకము
నకుఁ దృప్తికరముగా నుండదు. కాబట్టి కవి
తన నాటకమునందలి పాత్రలకుఁదగినంత న్యా
యముఁజూపవలయును.

ఇప్పుడు సుభద్రాకల్యాణమునందలి పాత్ర

లకుఁ గవిగారెట్టి న్యాయమొసంగిరో విచారింతము. ఈపాత్రలలో ముఖ్యులయిన విజయుఁడు, దుర్యోధనుఁడు, బలరాముఁడు, శ్రీకృష్ణుఁడు, సుభద్ర, ఉలూపి, శారద, కమలనాభుఁడు, దుర్యోధనునిభటులు మొదలగువార లెంతెంత న్యాయము కవిగారివలనఁ బడసిరో చర్చింతము. అర్జునుఁడు తనసుగుణసంపత్తికిఁ దగురీతిఁ దాఁగోరిన సతినిఁబొందియు, సుభద్ర తన యోగ్యతకుఁ బరిశుద్ధమైన ప్రేమకుఁదగినట్లు తా వలచిన పురుషునిఁబడసియు, శ్రీకృష్ణుఁడు తన బుద్ధికుశలతకు ధర్మాచరణాభిలాషకుఁ దగినట్లు దనచెలికాఁడైన విజయునకుఁ దనయనుంగుఁ జెల్లెలి నియ్యఁబడుటయను గార్యసిద్ధిఁబడసియు న్యాయములం బొందియున్నవారు. కావున వీరిఁ గూర్చి వేఱెచర్చింపనక్కఱలేదు. వారికిఁ దగినంత న్యాయము కవిగారిచ్చియే యున్నవారు.

ఇక న్యాయమీయవలసినవారలలో మిగిలినవారు శారద, ఉలూపి, కమలనాభుఁడు. ఈ ముగ్గురకుమాత్రము తగినంత న్యాయము దొరకలేదని మనకుఁ దోచకమానదు. కవిగారు

వీరిచేతనె గ్రంథమంతయు నడిపించి తుదకవసరము దీఱినవెనుక వీరినొకమూలఁద్రోసి సుభద్రపెండ్లియందొక బూరెముక్కయిన వీరికిఁ బెట్టించినారుకారు. ఇదిచాల విచారకరము. సుభద్రవలనంగాని లేక మఱియొకవిధమునఁగాని శారదకును, విజయునివలనఁగాని లేక మఱియొక విధమునఁగాని యులూపికి, నులూపివలనంగాని లేక మఱియొకవిధమునఁగాని కమలనాభునికిఁ దమతమ కృత్యములు దాముప్రత్యేకముగా మిక్కిలి విశ్వాసముతో నెరవేర్చినందులకై యర్హ్మగౌరవము నెరపింపవలసియుండెను. అట్లుండ సుభద్ర వివాహకాలమున వీరినిఁ బిలువక, రంగమున వీరిని దిరుగఁజూపక కేవల మనాదరణముతో విడిచిపెట్టుట కవి న్యాయమందొకగొప్పలోపమయియున్నది. అయిన నీవిషయమున నెవరయిననిట్లుసమర్థింతురేమో. ఉలూపి యర్జునుని వివాహమాడి యాతనికి భార్యయైనందునఁ దనభర్తప్రాణములు గాపాడుకొనినందులకు వేఱె బహుమానమెందుకనియుఁ, గమలనాభుఁడులూపి సేవకుఁడు గనుక తన యజమానురాలి యాజ్ఞ విశ్వాసముతో

నిర్వర్తించి తన విధి నెఱవేర్చినందుల కతనికిఁ
గలుగు నాత్మానందము తప్ప మఱియేమియు బహు
మతి కావలెననియు, నారద సుభద్రకు చెలిక
త్తె కనుక తన ప్రియసఖిని మరణమునుండి త
ప్పించి యామె కోరినవరునికిఁ గూర్చుటకై తో
డ్పడి తన స్నేహధర్మము నెఱపుటయు నాకవిధి
కనుక విధులు నెఱపకున్న శిక్షాపాత్రులగుదురు
గాని యయ్యవి నెఱపిన శ్రేష్ఠ బహుమానము
లక్కఱలేదని కలినప్రాదయములు సమర్థించిన స
మర్థింపవచ్చునుగాని లోకమునమాత్రము పా
త్రులందఱును జలాకొంతలాభముగాని నష్టము
గాని వారివారి కృత్యములకుండగినట్లు చూపి
యేతీరవలెను. అదియే రసజ్ఞులయినవారి కింప
గును. తన మొనర్చినపని యెంతవిశిష్టమైయున్న
ను నావిధిన విశ్వాసముతో నెఱపినందులకై
యెక్కింత పరాత్కారములవా? ఉలూపి పతి
భక్తికి, నరన్ని జనరక్తికి మెచ్చి యామె ప్రాణము
నుగ్రనేమముహా రాజాగారా పంపువారు? అయ
నకు ఉలూపికి సంబంధమేమీ కలదు? తనతమ్ము
ని ప్రాణములను గాపాడినందులకై యొకవేళ
ధర్మరాజుగారు పిల్ల గొంతబాగుండును. కాని

యూపసంగతి ధర్మజాని కెఱుకయే లేదు. కటకటా!
మొదటనుండి చివరవఱకుఁ దనప్రాణములు ర
క్షించినది యులూపియని యజ్ఞానుఁడైన న
ఱుఁగునో లేదో. న్యాయ్యము నింతటితో విడిచి
శిక్షను బొందవలసిన వారెట్లుపొందిరో విచా
రింతము.

ఈ నాటకమునందు శిక్షఁబొందవలసిన
వారు బలరాముఁడు, ఆయన శిష్యుఁడగు దు
ర్యోధనుఁడు, ఈయన భటులగు లంబోదర, జ
టాధర, సుకేతులు. బలరాముఁడు తనచెల్లెలయి
న సుభద్రను నిష్కారణముగా బాధించి యామె
ను మరణావస్థకుఁ దీసికొనివచ్చెను. అయిన నీ
యన బుద్ధిపూర్వకముగ నట్లొనర్పలేదు. కార్య
ములపట్ల కతనియుద్దేశమె ప్రధానము. బుద్ధి
హీనుఁడై సుభద్రను బాధించినందుకు బలరా
ముఁడేమి శిక్షనుబొందెను? పెద్దవాఁడు, గృహ
యజమానియైన తాను తనచెలివికిఁవచే దన
చెల్లెలిసౌఖ్యమునకు విరుద్ధముగా నడిచెనని చి
వరకుఁ లజ్జించుటయు, దుర్యోధనునకుఁ ద
నచెల్లెలనీయవలెనని తానాన్చిన ప్రయత్న

ములెల్ల వమ్మై తుదకుఁ దానొకయప్రయోజక శిఖామణిగాఁ దేలుటయు నివి బలరామునకుఁ జాలినంత శిక్షయేయైయున్నవి.

ఇక రాజరాజయి లోకులందఱచే గౌరవము నొందుచున్న దుర్యోధనుఁడు సుభద్రను బెండ్లాడుటకై తోటలో దిగియుండ నా పెండ్లికూతురు మఱియొకని నంటుకొని పాఱిపోవుటయు, నట్లుపోవునామెను దిరుగఁబట్టి తెచ్చుటకై వెన్నాడి పరువెత్తి యామెచేనోడింపఁబడి బద్ధుఁడగుటయు, తనతో సమానుఁడగు సుగ్రీసేనుని సభాస్థలియందు విజయునిఁ జంపుటకై తానొనర్చిన దుష్కృతంబులెల్లఁ దనభటులవలననే తనముందఱనే వెల్లడింపఁబడి తన మానాభిమానములు మట్టిఁగలియఁ దానొక జీవచ్ఛవంబుగా మారుటయు నివియెల్ల దుర్యోధనునకుఁ దగినంత శిక్షను జేసియేయున్నవి. ఇంతకంటె కఠిన శిక్ష నీరాజుగారికెవరయిన నీయఁగలరా? ఈతడు గేవలము నీచుఁడు గావున నింతశిక్షనుబొందియు లేశమాత్రము పరితపింపక తుదకు 'ఈ వివాహము పాండవులకు దుఃఖకరముగనే చేసె

దఁగాక'' యని సభవీడి వెడలెను. ఇట్టి మొండివానికి శిక్షార్థమై యాతని మొండెము ఖండించినను నది నిష్ప్రయోజనమె యగును. దుర్యోధనునిభటుల విషయమయి యాలోచింప వారు గేవలము దుర్యోధనుని సేవకులుగారు. రాక్షసులు. దుర్యోధనుని మిత్రులు. వారుదమస్నేహితుఁడగు దుర్యోధనుని కార్యమునరింప నెంచిరి కాని యర్జుననియెడల వీరికేమియు విరోధములేదు. స్నేహితులైనంత మాత్రమున దుర్యోధనునిమాటవినినిరపరాధియగు నర్జునుని వధింపఁబూనుట వీరిరాక్షసత్వమున కనుకూలముగనెయున్నది. వీరినిఁబోనిచ్చిన నిట్టిస్నేహధర్మము మఱియొకరిపట్లఁ జూపఁగోరి లోకమున నింకెందఱకు విపత్తులుఘటింతురో. వీరు గేవలము రాక్షసులు దుష్టులునగుట నేదోయొక సమయమున వీరినివధించి యంతమునొందించుటయే లోకక్షేమకరము. అట్లుగాక వీరినిఁ బాతాళమున నులూపి కారాగృహమున నుంపించి, వీరొనర్చిన దౌష్ట్యమంతయు వెల్లడియైనతరువాతఁగూడ "నిజముచెప్పినమన్నించెద" నని యభయమిచ్చి తుదకు వీరిని విడిచిపెట్టుట

కేవలము భూతదయాపరత్వము. ఉగ్రవీరా మిక్కిలి దయాళుఁడని యుండుటవలనఁ జెల్లుచుం చున్నది. ఇట్టిదయాసంభూలుడు న్యాయాధిపతి యిప్పటికాలమునయున్న దినదినము హత్యలేకయు గూడుండునట్లుగు నెందియును లేదు. అయిన నీ విషయమున నభిప్రాయభేదమున్న నుండ వచ్చును.

ఇంతటితో నీవిమర్శనము ముగిసెను. తెలిసియున్న కవిగారిగ్రంథము నాంగ్లపద్ధతి ననుసరించి విమర్శించ సాహసించితిని. ఇందలి ప్రాయభేద మచ్చటచ్చటఁ గలుగవచ్చును. కాని నూతనపద్ధతి నొకటి కనుగొనుటకుఁ దోడ వ్యాపించఁజేయుటకుఁగల నాయుద్యమమునెంచి నన్ను మన్నించి భాషాభిమానులెల్లరు గ్రంథము నాదరించెదరని నమ్మెద.

END OF
TITLE